https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 142 | కర్నూలు | శనివారం, 07 అక్టోబర్ 2023 | పేజీలు 10 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari



# చంద్రబాబు ఏనాడు తప్పు చేయరు

- న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ మావైపే ఉంటుంది
- న్యాయాన్ని నమ్ముకుని జనంలోకి వెళ్తామన్న నారా లోకేశ్

**అమరావతి, అక్టోబర్6(శ్రీచక్ర) :**

జగన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్‌కు పంపించారని.. తాము న్యాయాన్ని నమ్ముకుని జనంలోకి వెళ్తామని నారా లోకేశ్ అన్నారు. అరెస్టుకు వ్యతిరేకంగా 28రోజులుగా శాంతియుతంగా కొనసాగుతున్న పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయం ప్రతి ఒక్కరికీ తెలిసేలా గడప గడపకు 'బాబుతో నేను' కార్యక్రమాన్ని చేపడతాం అని లోకేశ్ వెల్లడించారు. బాబు ఆరోగ్యంపై మీడియా ప్రశ్నలకు స్పందించిన లోకేశ్.. చంద్రబాబు ఉక్కులాంటి మనిషి అని చెప్తూ.. జైలులో భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబుతో ములాఖత్ అనంతరం భువనేశ్వరి, బ్రాహ్మణితో కలిసి లోకేశ్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. రాష్ట్రంలో దొంగ కేసుల విషయమై రాష్ట్రపతికి వివరించామని, రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. జనసేనతో కలిసి సంయుక్త కార్యాచరణ కమిటీ: చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని గడపగడపకు వివరిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. జనసేనతో కలిసి సంయుక్త కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేస్తామని, కమిటీ సూచనలతో ముందుకు వెళ్తామని వెల్లడించారు. టీడీపీ పోరాటం ఆగలేదని, రాష్ట్ర వ్యాప్తంగా 175 స్థానాల్లో నిరసన చేపడతామని లోకేశ్ స్పష్టం చేశారు. గడప గడపకు 'బాబుతో నేను' కార్యక్రమాన్ని చేపట్టి..



చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని గడపగడపకు వివరిస్తామని తెలిపారు. పాదయాత్ర, ఇతర కార్యక్రమాలపై చర్చించి నిర్ణయిస్తామని చెప్పారు. చంద్రబాబు భద్రతపై లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మావోయిస్టులు, గంజాయి కేసు నిందితులు ఇదే జైలులో ఉంటున్నారని గుర్తు చేశారు. జైలు లోపల కొందరు డ్రోన్ ఆపరేట్ చేశారని, జైలుపై దాడి చేస్తామని కొందరు.. నేరుగా ఎస్పీకి లేఖ రాశారని గుర్తు చేస్తూ చంద్రబాబుకు తగిన భద్రత లేదని చెప్పారు. ఇక.. పోలీసు వ్యవస్థను వాడుకుని ప్రతిపక్షాలను వేధిస్తున్నారన్న లోకేశ్.. తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై విచారణ చేయిస్తామని, చట్టాలు ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సర్వీసు నుంచి తప్పిస్తామని హెచ్చరించారు. పోలీసులు అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరుతున్నానని అన్నారు. 28 రోజులుగా రిమాండ్‌లో ఉంచినా చంద్రబాబు అధైర్యపడలేదని లోకేశ్? వెల్లడించారు. పోరాటం ఆపవద్దు.. శాంతియుతంగా పోరాడాలని తనతో చెప్పారని తెలిపారు. న్యాయం ఆలస్యం అవుతుందేమో గానీ, చివరికి తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. న్యాయపోరాటం కొనసాగిస్తున్నామని, అందులో భాగంగానే దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా సంఘీభావం తెలపాలన్న లోకేశ్.. శనివారం రాత్రి 7 గంటల నుంచి 5నిమిషాల పాటు ఇళ్లలో లైట్లు ఆఫ్ చేయాలని కోరారు. కొవ్వొత్తులు వెలిగించి, మొబైల్ ఫ్లాష్‌లైట్లతో సంఘీభావం తెలపాలని సూచించారు. తన దిల్లీ పర్యటనపై లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రపతిని కలిసి రాష్ట్రంలో పరిస్థితులు వివరించామని తెలిపారు. ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లను కలిసి పరిస్థితి వివరించామని... చంద్రబాబు తప్పు చేసే వ్యక్తి కాదని ఇతర పార్టీల నేతలు తనతో అన్నారని వెల్లడించారు. కక్ష సాధింపు ధోరణి వల్ల.. రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలెన్నో పక్క రాష్ట్రానికి వెళ్తున్నాయని అన్నారు. కుటుంబం మొత్తాన్ని ప్రభుత్వం రోడ్డుపైకి తెచ్చింది... అయినా, మేము నమ్ముకున్న సిద్ధాంతాల కోసం పోరాడుతామన్న లోకేశ్.. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ప్రభుత్వ తప్పులు బయటపెట్టి.. ప్రజల తరఫున పోరాడుతున్నందుకు దొంగ కేసు పెట్టి చంద్రబాబును 28 రోజులుగా రిమాండ్‌లో పెట్టారని లోకేశ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'పోలవరంపై మాట్లాడితే చంద్రబాబును రిమాండ్‌కు పంపారు.. స్కిల్ కేసులో తొలుత రూ.3 వేల కోట్ల అవినీతి అని చెప్పారు.. అనంతరం రూ.300 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.. మళ్లీ ఇటీవల రూ.27 కోట్ల అవినీతి అని మాట మార్చారు.. కక్ష సాధింపుతో వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును రిమాండ్‌కు పంపారు... రిమాండ్‌కు పంపినా కేసులు పెడుతున్నారు' అని లోకేశ్ వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. న్యాయం ఆలస్యం కావచ్చేమో కానీ మావైపే ఉంటుందని, చంద్రబాబు ఏనాడూ తప్పు చేయరని స్పష్టం చేశారు.

## ఐదేళ్ల బాలికపై వృద్ధుడి అత్యాచారం

- ఆపై ఉరివేసుకుని ఆత్మహత్య

**ఉత్తర్‌ప్రదేశ్,అక్టోబర్6(శ్రీచక్ర) :**

ఐదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేశాడు ఓ వృద్ధుడు. అనంతరం చెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడు. పోలీసులు అతడి కోసం గాలింపులు జరుపుతుండగా.. ఇంటి నుంచి పారిపోయి ఇలా ఆత్మహత్య చేసుకున్నాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారినికి తినుబండరాలు ఆశ చూపి తన వెంట తీసుకెళ్లాడు షేర్ మహమ్మద్(60) అనే వృద్ధుడు. అనంతరం చిన్నారిపై అత్యాచారం చేసేందుకు యత్నించాడు. కనిపించకుండా పోయిన కూతురు కోసం చిన్నారి తల్లి వెతకుతున్న తల్లికి అపస్మారక స్థితిలో కుమార్తె కనిపించింది. వెంటనే చిన్నారిని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించింది. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్నారు పోలీసులు.. వెంటనే నిందితుడి కోసం గాలింపులు చేపట్టారు. అయితే పోలీసులు తనకోసం వెతుకుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న వృద్ధుడు.. ఇంటి నుంచి పారిపోయాడు. శుక్రవారం ఉదయం చెట్టుకు ఉరివేసుకుని కనిపించాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. శవపరీక్షల కోసం ఆసుపత్రికి పంపించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నిర్ధరించారు. పోస్ట్‌మార్టం తరువాతే ఘటనపై పూర్తి వివరాలు తెలుస్తాయని వారు వెల్లడించారు.

## నార్గెస్ మొహమ్మదినికి నోబెల్ శాంతి పురస్కారం

**న్యూఢిల్లీ,అక్టోబర్6(శ్రీచక్ర) :**

2023 నోబెల్ శాంతి పురస్కారం నార్గెస్ మొహమ్మదిని వరించింది. ఇరాన్?లో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడినందుకు, అందరికీ మానవ హక్కులు, స్వేచ్ఛ దక్కేలా కృషి చేసినందుకు నార్గెస్?కు ఈ అవార్డ్? దక్కింది. ప్రస్తుతం నార్గెస్ మొహమ్మదిని జైల్లో ఉన్నారు. 2023 ఏడాదిగానూ ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నార్గెస్ మొహమ్మదిని వరించింది. ఇరాన్‌లో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికిగానూ.. ఈ అవార్డు అందజేస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ ప్రకటించింది. నార్గెస్ మొహమ్మదిని ఇరాన్ ప్రభుత్వం 13సార్లు అరెస్ట్ చేసిందని.. ఐదుసార్లు దోషిగా ప్రకటించిందని నార్వే నోబెల్ కమిటీ తెలిపింది. మొత్తం 31ఏళ్ల జైలుశిక్ష విధించినట్లు వెల్లడించింది. దాంతోపాటు 154 కొరడా దెబ్బలు కొట్టినట్లు నోబెల్ కమిటీ పేర్కొంది. ఆమె సాహెూసోపేతమైన పోరాటం వ్యక్తిగతంగా తీవ్రనష్టం కలిగించినట్లు నార్వే నోబెల్ కమిటీ ప్రశంసించింది. నార్గెస్ ప్రస్తుతం జైల్లోనే ఉన్నట్లు తెలిపింది. 2022 సెప్టెంబర్?లో హిజాబ్ ధరించనందుకు 22ఏళ్ల మాస అనే యువతిని ఇరాన్ పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆమె కస్టడీలో చనిపోయింది. ఆ తర్వాత పెద్దఎత్తున ఆందోళనలు చెలరేగాయి. ఈ అల్లర్లలోనే నార్గెస్ మొహమ్మదిని అక్కడి ప్రభుత్వం జైల్లో పెట్టింది. ఈ నేపథ్యంలో 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఎప్పుడూ చూడనంత అతిపెద్ద సవాల్‌ను ఇరాన్ ప్రభుత్వం ఎదుర్కొంది. పోలీసు కాల్పుల్లో 500 మంది చనిపోగా ఇరాన్ ప్రభుత్వం 22వేల మందిని అరెస్ట్ చేసింది. నోబెల్ శాంతి పురస్కారం పొందిన 19వ మహిళగా నార్గెస్ మొహమ్మదిని నిలిచారు. దాంతోపాటు ఈ అవార్డు అందుకున్న రెండో ఇరాన్ మహిళగా ఆమె పేరు గడించారు. ఇరాన్? నుంచి నోబెల్ శాంతి పురస్కారం అందుకున్న మొదటి మహిళగా శిరిన్ ఎబది నిలిచారు. 2003లో ఆమె ఈ అవార్డ్?ను అందుకున్నారు. శిరిన్ ఎబది మానవ హక్కుల కార్యకర్తగా పనిచేశారు. ఇరాన్?లో ఈమె డిఫెండర్స్? ఆఫ్? హ్యూమన్? రైట్స్? సెంటర్?ను స్థాపించారు. జైలుకు వెళ్లక ముందు డిఫెండర్స్? ఆఫ్? హ్యూమన్? రైట్స్? సెంటర్?కు నార్గెస్ మొహమ్మదిని ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. శిరిన్ ఎబదికి నార్గెస్ సన్నిహితంగా ఉండేవారు. నోబెల్ ఇతర బహుమతుల మాదిరిగా కాకుండా.. శాంతి బహుమతిని నార్వే నోబెల్ కమిటీ ఓస్లోలో ప్రకటిస్తుంది. ఈ ఏడాది ఈ పురస్కారం కోసం మొత్తం 351నామినేషన్లు వచ్చినట్లు తెలిపిన నార్వే నోబెల్ కమిటీ అందులో 259మంది వ్యక్తులు కాగా.. 92 సంస్థల పేర్లు ఉన్నట్లు పేర్కొంది.

## నక్సలిజం మానవాళికి శాపం



- నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- వామపక్ష తీవ్రవాదంపై పలు రాష్ట్రాలతో సమీక్ష

**న్యూఢిల్లీ,అక్టోబర్6(శ్రీచక్ర) :**

రెండేళ్లలో దేశం నుంచి వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శుక్రవారం అన్నారు. లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలలో భద్రతా పరిస్థితిని సమీక్షించే సమావేశానికి అధ్యక్షత వహించిన అమిత్ షా.. 2022 సంవత్సరంలో గత నాలుగు దశాబ్దాలలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో అతి తక్కువ హింస, మరణాలు సంభవించాయని చెప్పారు. నక్సలిజం మానవాళికి శాపమని, దానిని అన్ని రకాలుగా రూపుమాపేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జార?ండ్ ముఖ్యమంత్రులతో పాటు పలు రాష్ట్రాల మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా హాజరయ్యారు. కాగా ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహించారు. 2010తో పోలిస్తే 2022లో నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు 77 శాతం తగ్గాయని అధికారులు తెలిపారు. గత ఐదేళ్లలో దేశంలో వామపక్షాల భద్రత పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2015లో ఎల్‌డబ్ల్యూఈని ఎదుర్కోవడానికి జాతీయ విధానం, కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది. భద్రతా చర్యలు, అభివృద్ధి జోక్యాలు, స్థానిక కమ్యూనిటీల హక్కులు, హక్కులను నిర్ధారించడం మొదలైన వాటితో కూడిన బహుముఖ వ్యూహాన్ని పాలసీ ఊహించిందని అధికారులు తెలిపారు. ఈ విధానాన్ని పటిష్టంగా అమలు చేయడం వల్ల దేశవ్యాప్తంగా వామపక్ష హింస క్రమంగా తగ్గుముఖం పట్టిందని ఆయన అన్నారు.వామపక్ష హింసలో భద్రతా బలగాలు, పౌరుల మరణాల సంఖ్య కూడా 2010తో పోలిస్తే 2022లో 90 శాతం తగ్గిందని ఆయన చెప్పారు. హెూం మంత్రిత్వ శాఖ రూపొందించిన డేటా ప్రకారం, 2004-2014 మధ్య వామపక్ష తీవ్రవాదానికి సంబంధించి 17,679 సంఘటనలు, 6,984 మంది మరణించారు. దీనికి విరుద్ధంగా, 2014 నుంచి 2023 వరకు (15 నుంచి జూన్ 23 వరకు) 7,649 లెఫ్ట్ వింగ్ తీవ్రవాద సంబంధిత సంఘటనలు, 2,020 మరణాలు సంభవించాయని డేటా చూపిస్తుంది.

## ఖర్గే, రాహుల్ గాంధీతో శరద్ పవార్ భేటీ

**ప్రతిపక్ష ఇండియా కూటమి కార్యాచరణపై చర్చ**

**న్యూఢిల్లీ,అక్టోబర్6(శ్రీచక్ర) :**

ఎన్సీపీ అధినేత శరద్ పవార్ శుక్రవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కీలక నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష ఇండియా కూటమి కార్యాచరణపై నేతలు చర్చించారు. సెప్టెంబర్ 1న ముంబైలో చివరిసారిగా సమావేశమైన ఇండియా కూటమి, తదుపరి కార్యాచరణపై చర్చిస్తున్నట్లు తెలిసింది. ముంబై సమావేశం తర్వాత ఎక్కడ భేటీ కావాలనే విషయాన్ని కూటమి నిర్ణయించలేదు. ఈ నేపథ్యంలో మరోసారి కూటమి నేతలు భేటీ కావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా శరద్ పవార్, ఖర్గే, రాహుల్ గాంధీల మధ్య 40 నిమిషాల పాటు సమావేశం జరిగింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఎలా ఢీకొట్టాలని నేతలు చర్చించారు. రాహుల్ గాంధీతో పాటు దేశ ప్రజల గొంతు వినిపించడానికి ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ కలిశారని ఖర్గే ఎక్స్(ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. మేము ప్రతీ సవాల్‌కి సిద్ధంగా ఉన్నాం, జుడేగా భారత్, జీతేగా ఇండియా( భారత్ ఏకమవుతుంది, భారత్ గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు. అక్టోబర్ నెలలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు ర్యాలీ నిర్వహించాలని అనుకున్నప్పటికీ.. ఇది రద్దైంది. డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, దీనికి మద్దతుగా పలువురు డీఎంకే నాయకులు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ కమల్ నాథ్ ఈ యాత్రను నిర్వహించలేకపోయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పలువురు ఇండియా కూటమి నేతలు తదుపరి సమావేశాన్ని పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించాలని సూచిస్తున్నారు.

## సినిమా వాళ్లు భయంతో ఉన్నారు

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**

**అమరావతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**

చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంలో సినీ ఇండస్ట్రీ పెద్దగా స్పందించలేదు.. కొందరు సినీ పెద్దలు తప్పితే.. బాబు అరెస్ట్‌పై ఎవరూ నోరు మెదిపింది లేదు.. అయితే, దీనిపై ఇప్పటికే బాలయ్య.. స్పందించకపోయినా పట్టించుకోం.. ఐ డోంట్ కేర్.. బ్రో ఐ డోంట్ కేర్ అంటూ వ్యాఖ్యానించారు నందమూరి బాలకృష్ణ.. ఇప్పుడు ఇదే వ్యవహారంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సినిమా ఇండస్ట్రీ మీద పూర్తి ఒత్తిడి ఉంటుందన్న ఆయన.. ప్రస్తుత పరిస్థితుల్లో స్పందించడానికి కూడా సినిమా వాళు భయపడతారని తెలిపారు.. గతంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడే మండలాధీశుడు వంటి చాలా సినిమాలు తీశారు. కోట, పృధ్వీ వంటి వారు ఎన్టీఆర్ క్యారెక్టర్‌లో నటించారు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. అందుకే ఏం మాట్లాడాలన్న భయంతో ఉన్నారని తెలిపారు. అయితే, సినీ ఇండస్ట్రీ నుంచి రాజకీయాల్లోకి వచ్చాను కాబట్టి.. మొండి వాడ్ని కాబట్టి.. నేను స్పందించాను అని వ్యాఖ్యానించారు పవన్ కల్యాణ్.. ఇక, సీట్లు కేటాయింపు అనేది బహుత్ దూర్ కీ బాత్ గా పేర్కొన్న ఆయన.. టీడీపీ బలహీన పడిందనేది మీ అభిప్రాయం.. సజ్జల అభిప్రాయంగా తెలిపారు. చంద్రబాబును రజనీకాంత్ పొగిడినందుకు ఆయన్నే వదలలేదు. సినీ ఇండస్ట్రీ అనేది వల్నరబుల్. ఇండస్ట్రీకి కొంచెం వెసులుబాటు ఇవ్వాలని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. మరోవైపు.. జీ-20 సదస్సు జరుగుతున్నప్పుడు నక్క జిత్తులతో చంద్రబాబును అరెస్ట్



చేశారని మండిపడ్డారు.. వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వకూడదనే వైఖరికి అనుగుణంగానే టీడీపీకి మద్దతు ఇచ్చానని స్పష్టం చేశారు. ఢిల్లీలో బీజేపీ పెద్దలు బిజీగా ఉండడం వల్ల టీడీపీతో పొత్తు విషయం చెప్పలేకపోయాం.. బీజేపీతో సమన్వయ కమిటీ ఉంది. ఇటీవల కాలంలో బీజేపీతో కలిసి పోరాటాలు కూడా చేశాం. సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా నాదెండ్ల మనోహర్ ఉన్నారు.. సమన్వయ కమిటీ సభ్యులుగా మహేందర్ రెడ్డి, ఉమేష్, గోవింద్, విశ్వేశ్వరయ్య, బొమ్మిడి నాయకర్ ఉన్నారని వెల్లడించారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.

## పాక్ అణు కమిషన్ కార్యాలయం వద్ద భారీ పేలుడు.!

**డేరా ఘాజీఖాన్, అక్టోబర్6(శ్రీచక్ర) :**

దాయాది దేశం పాకిస్తాన్ వరుస పేలుళ్లతో వణికిపోతోంది. బలూచిస్తాన్ పేలుళ్లలో 50 మందికి పైగా ప్రజలు చనిపోయిన తర్వాత మరో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే పాకిస్తాన్ అణు కమిషన్ కార్యాలయం వద్ద పేలుడు జరిగింది. పంజాబ్ ప్రావిన్సులోని డేరా ఘాజీఖాన్ ప్రాంతంలోని అణు కమిషన్ కార్యాలయం వద్ద భారీ పేలుడు దేశాన్ని కుదిపేసింది. ఈ పేలుడు శబ్ధం దాదాపుగా 30-50 కిలోమీటర్ల వరకు వినిపించినట్లు సమాచారం. పక్కనే ఉన్న బలూచిస్తాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వాలో ప్రావిన్సులోని పలు ప్రాంతాలకు శబ్ధం వినిపించింది. సోషల్ మీడియాలో వైరలవుతున్న వీడియో ప్రకారం.. పేలుడు జరిగిన ప్రాంతానికి అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు, పోలీసు వాహనాలు వెళ్తున్నట్లు చూపిస్తోంది.

## సంపాదకీయం

# నిరంతర విద్యుత్ ప్రగతికి సంకేతం

తెలంగాణలో నిరంతర విద్యుత్ అన్నది ఒక విప్లవం. నిరంతర విద్యుత్ ఒక సస్య విప్లవం..ఓ సామాజిక విప్లవం..ఓ పారిశ్రామిక విప్లవం...ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సాధించిన ప్రగతి కళ్లకు కనిపిస్తుంది. ఈ విషయంలో దేశంలోనే విద్యుత్ రంగం అగ్రగామిగా తెలంగాణ నిలుస్తుంది. వ్యవసాయ రంగానికి కూడా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా ఇవ్వడం ద్వారా తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఈ ఘనతను ఏ రాష్ట్రం కూడా సాధించలేదు. ఇది ఎవరన్నా..కాదన్నా పచ్చి నిజం. కరెంట్ రావడం లేదు..తీగలు పట్టుకుంటారా అంటూ ఈ మధ్య సాగుతున్న సవాళ్లు చూస్తుంటే.. మనమంతా ఓ సారి గతాన్ని తలచుకోవాలి. కెసిఆర్‌తో మనకు విభేదాలు ఉండవచ్చు.. ఆయనంటే మనకు ద్వేషం ఉండవచ్చు.. ఆయనంటే ఇష్టం లేకపోవచ్చు..కానీ విద్యుత్ సరఫరా జరగడం లేదన్న వాదనలో మాత్రం నిజం లేదు. ఏ పారిశ్రామిక వేత్తను పిలిచినా..రైతును పిలిచి అడిగినా..గృహిణులు ఎవరిని అడిగినా విద్యుత్ రావడం లేదని కానీ..అందడం లేదని కానీ చెప్పగలరా..అన్నదే ప్రశ్న. నిజంగా ఈ విషయంలో తెలంగాణ ప్రజలు చేసుకున్న అదృష్టం. మిక్సీల కోసం టైమ్ చూసుకోవడం లేదు. జిరాక్స్ సెంటర్లు మూతపడడం లేదు. పరిశ్రమల వాళ్లు ధర్నాలు చేయడం లేదు. పంపులు ఆగాయని రైతుల గగ్గోలు లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రోజుకి నాలుగు నుండి ఎనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు చూసాం. పారిశ్రామిక రంగానికి వారానికి రెండుసార్లు పవర్ హాలిడేలు ఉండేవి. వ్యవసాయ రంగానికి గతంలో నాలుగు నుంచి ఆరు గంటల వరకు మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యేది. 2014కి ముందు ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం, మోటార్లు దగ్ధం కావడం వంటి ఫిర్యాదులు సర్వసాధారణ విషయం. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో పాము కాటు, విద్యుదాఘాతానికి గురై రైతులు మరణించిన సంఘటనలు అనేకం. ఇంతటి మహత్తు తెలంగాణ విద్యుత్‌కు మాత్రమే ఉంది. పక్కనే ఉన్న ఆంధ్రాలో విద్యుత్ రావడం లేదన్న విమర్శలు గుర్తించాలి. దేశంలో అనేక రాష్ట్రాల్లోనూ ఇదే సమస్య ఉంది. నిరంతర విద్యుత్ అందించడం అంటే ప్రగతివైపు తోసుకుని వెళ్లడమన్నది గుర్తించాలి. పొరపాట్లు లేవని అనడం లేదు..కానీ విద్యుత్ రావడం లేదన్నదే సరికాదు. నిజానికి తెలంగాణ చరిత్ర తీసుకుంటే దశాబ్దాల తరబడి రైతులు కరెంట్ గోసలు అనుభవించారు. తెలంగాణ వస్తే ఈ ప్రాంతం అంతా అంధకారం అవుతుందని ఏకంగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రే శాపనార్థాలు పెట్టారు. రైతుల తలరాతను మార్చగలనన్న సంకల్పం ఉంటే నిరంతర విద్యుత్ సాధ్యమే అని కెసిఆర్ నిరూపించారు. రాజకీయక సంకల్పం ఉంటే ఎంతటి సమస్య అయినా తలవంచక తప్పదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా కరెంట్ కష్టాలు కొనసాగడం అర్థరహిత మని భావించిన ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ సరఫరాలను అనుభవిస్తున్నమంతా దీనిని అంగీకరించాల్సిందే. నిజానికి రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడం గొప్ప ఆలోచన. రైతులకు మేలు చేయడం కన్నా మించిన సంతృప్తి మరొకటి ఉండదు. రైతులతో పాటు అన్ని వర్గాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతున్నది. నేడు యావత్ దేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా విద్యుత్ సంస్థలు, ఉద్యోగులు నిరంతరంగా శ్రమిస్తున్నారు. ఇందుకు విద్యుత్ శాఖను అభినందించాల్సిందే. దాని ఫలితంగానే ఇప్పుడు అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ అందించే రాష్ట్రంగా తెలంగాణ దేశంలో ముందున్నది. ఈ ప్రయోగాన్ని కనీసం పరిశీలించి..అమలు చేయాలని పక్క రాష్ట్రం ఎపి ప్రయత్నం చేయలేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ప్రయత్నించలేదు. విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉంటేనే పరిశ్రమలు నిలుస్తాయి...తరలివస్తాయి..పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. ఇదే కెసిఆర్ ఆలోచన. అందుకే ఇవాళ తెలంగాణ పారిశ్రామిక పురోగతిలో విద్యుత్ కీలక భహూమిక పోషిస్తోంది. అలాగే రైతులకు సాగునీరు, ప్రజలకు మంచినీరు ఇవ్వడం సాధ్యమవుతుంది. విద్యుత్ తోనే అభివృద్ధి, జీవితాలు ఆధారపడి ఉన్నాయి. అందుకే ప్రస్తుత అవసరాలు తీరడంతో పాటు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు విద్యుత్ ఉత్పత్తి పెంచుకునేలా.. కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 26.96 లక్షల మంది రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని గర్వంగా చెప్పుకోవాలి. ఎత్తిపోతల పథకాలకు, మిషన్ భగీరథకు, కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన కరెంటు సరఫరా కోసం పక్కా ప్రణాళికతో విద్యుత్ సంస్థలు ముందుకు పోతున్నాయి. భవిష్యత్తులో మరో 13 వేల మెగావాట్ల విద్యుత్ సమకూర్చుకోవడం కోసం కొత్త విద్యుత్తు కేంద్రాలను నిర్మిస్తున్నారు. దీంతో 2022 నాటికి తెలంగాణలో 28 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. అంతేగాకుండా రాష్ట్రంలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు సరఫరా, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో చేస్తున్న కృషి అమోఘం. పెడుతున్న ఖర్చులను లెక్కచేయకుండా తెలంగాణ భవిష్యత్ తరాలకు నిరంతర విద్యుత్ హామీకి బాటలు వేశారు. తెలంగాణ విద్యుత రంగం చేసిన,చేస్తున్న ప్రయోగాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అనడంలో సందేహం లేదు.

## కమీషన్ ఇవ్వలేదని బుల్డోజర్‌తో రోడ్డు ధ్వంసం

**ఉత్తరప్రదేశ్,అక్టోబర్6(శ్రీచక్ర) :**

ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ నేతలు బరితెగించారు. కాంట్రాక్టర్ తమకు కమిషన్ ఇవ్వలేదన్న అక్కసుతో ఏకంగా బుల్డోజర్‌తో రోడ్డును ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా నిర్మాణ సంస్థ కార్మికులపై దాడికి దిగారు. రోడ్డు నిర్మాణ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. కట్రా స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే వీర్‌విక్రమ్ సింగ్ అనుచరుడు ఈ దౌర్జన్యానికి పాల్పడ్డాడని రమేశ్ సింగ్ ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం తాను ఎమ్మెల్యే ప్రతినిధినని రోడ్డు నిర్మాణ సంస్థ ఉద్యోగులకు పరిచయం చేసుకొన్న జగ్‌వీర్ సింగ్ రోడ్డు నిర్మిస్తున్నందుకు 5 శాతం కమిషన్ ఇవ్వాలని పలుమార్లు రోడ్డు నిర్మాణ కంపెనీనిని డిమాండ్ చేశాడు. జైతిపూర్-బుదాన్ జిల్లా మధ్య రోడ్ నిర్మాణం జరుగుతున్నది. అయితే కమిషన్ ఇవ్వలేదన్న కోపంతో ఈ నెల 2న జగ్‌వీర్ సింగ్ 15-20 మందితో కలిసి రోడ్డు నిర్మిస్తున్న కార్మికులను కర్రలతో చితకబాది బుల్డోజర్‌తో అర కిలోమీటర్ మేర రోడ్డును తవ్వేశాడు. నిందితులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై ప్రజా పనుల శాఖ నుంచి సమగ్ర నివేదిక వచ్చిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకొంటామని అదనపు జిల్లా మెజిస్ట్రేట్ సంజయ్ కుమార్ పాండే వెల్లడించారు. పోలీస్ బందోబస్తు మధ్య రోడ్డు నిర్మాణ పనులు మళ్లీ మొదలయ్యాయని తెలిపారు. రోడ్డు తవ్వకంపై ఘటనపై ఎమ్మెల్యే వీర్‌విక్రమ్ సింగ్ స్పందిస్తూ నిందితుడు తన ప్రతినిధి కాదని, అయితే అతడు బీజేపీ నాయకుడేనని అంగీకరించారు.

## గృహ రుణగ్రహీతలకు శుభవార్త

**న్యూఢిల్లీ,అక్టోబర్6(శ్రీచక్ర) :**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ద్రవ్య విధాన కమిటీ రెపో రేటుపై శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న 6.5 శాతం రెపో రేటులో ఎలాంటి మార్పు చేయడం లేదని, యథాతథంగా కొనసాగిస్తున్నామని తెలిపింది. ఆర్బీఐ రెపో రేటులో మార్పులు చేయకుండా ఉంచడం ఇది నాలుగోసారి. రెపో రేటును యథాతథంగా కొనసాగించడంపై ఓఖఅ ఏకగ్రీవంగా ఓటేసిందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ఆర్బీఐ రెపో రేటులో ఎలాంటి మార్పులు చేయకపోవడం గృహ రుణాల ఈఎంఐలు కడుతున్న వినియోగదారులకు శుభవార్తగా చెప్పవచ్చు. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు అంచనాలను ఆర్బీఐ 6.5 శాతంగా పేర్కొన్నది. సెప్టెంబర్ 29 నాటికి దేశ విదేశీ మారక నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిపింది.

# ఒకే ఇంట్లో నలుగురికి కొలువులు

**హైదరాబాద్,అక్టోబర్6(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలు కొన్ని కుటుంబాల్లో ముందే దసరా పండుగను తీసుకొచ్చాయి. రెండు కుటుంబంలో నలుగురికి, మరో రెండు కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు దక్కాయి. కొత్తగా వివాహమైన దంపతులు, అన్నదమ్ములు సైతం పోలీస్ కొలువులు సాధించారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లాతండా గ్రామానికి చెందిన మెగావత్ నెహ్రూనాయక్ మారోనిబాయి దంపతుల కుమారులు రమేశ్, సంతోష్, కూతురు రేణుక, కోడలు మలోత్ రోజా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. సంతోష్, రోజా ఏఆర్ కానిస్టేబు ల్‌గా, రమేశ్ టీఎస్‌పీఎస్, రేణుక సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోకల్‌దాస్ తండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బర్దావల్ రాష్ట్రాబాయి, బర్దావల్ మహిందర్, బర్దావల్ రాజేందర్, యశ్వంత్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లా చింతోనిగుంపు గ్రామానికి చెందిన వంగ సోమనర్సయ్య-మల్లమ్మ ఇద్దరు కొడుకులతోపాటు కోడలు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందిగామకు చెందిన సంగు లక్ష్మి, దుర్గయ్య దంపతుల ముగ్గురు కుమారులు కొలువులు సాధించారు. కామారెడ్డి మద్నూర్ మండలంలోని శేఖాపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములకు ఉద్యోగాలు వరించాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన కట్కూరి అశోక్ రెడ్డికి ముగ్గురు కుమారులు లక్ష్మణ్‌రెడ్డి, రాంరెడ్డి, సంపత్‌రెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేటకు చెందిన పెంతల రాజేందర్-కల్పన దంపతులు సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని జమ్లాతండా జీపీలోని తోల్యాతండాకు చెందిన ఆలుమగలు రాథోడ్ రాజు స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్‌గా, వడిత్య సక్కుబాయి ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డికి చెందిన కొత్తజంట సురేశ్, శిరీష (గురువారం వివాహమైంది) ఖాకీ కొలువులు సాధించారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామానికి చెందిన భార్యభర్తలు సుమన్, సౌమ్య, మైలారం గ్రామానికి చెందిన అన్నదమ్ములు గిరిధర్, వాల్మీకి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం కమ్మపల్లికి చెందిన చిలువేరు రమ-రవి దంపతులు వ్యవసాయ కూలీలు. వీరికి ముగ్గురు పిల్లలు. రెండో కుమారుడు శ్రీకాంత్ జైల్ కానిస్టేబుల్‌గా, కుమార్తె వినీత సివిల్ కానిస్టేబుల్‌గాఎంపికయ్యారు.

## బాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై తీర్పు 9కి వాయిదా

**అమరావతి,అక్టోబర్6(శ్రీచక్ర) :**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు ముగియగా.. న్యాయమూర్తి తీర్పును సోమవారానికి వాయిదా వేశారు. సీఐడీ తరఫున వాదనలు వినిపించిన ఏఏజీ పొన్నవోలు.. చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు తెలుసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. దీనిపై చంద్రబాబు తరఫు న్యాయవాది దూబే.. చంద్రబాబును ఇప్పటికే పోలీసు కస్టడీకి ఇచ్చారని వాదించారు. 15 రోజుల రిమాండ్ సమయంలో పోలీసు కస్టడీకి ఇచ్చారని, తిరిగి రెండోసారి కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.అనంతరం కోర్టు బయట మాట్లాడుతూ ఈ కేసులో ఇప్పటికే 13 మంది బెయిల్‌పై ఉన్నారని వాదించామని తెలిపారు. స్కిల్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, కేసులో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. గుజరాత్‌లో సీమెన్స్ కార్యకలాపాలపై ఇక్కడి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారని, నగదు లావాదేవీల్లో సీఎంకు ఎలాంటి పాత్ర ఉండదని వాదించాం.. పార్టీ ఖాతాలోకి అక్రమంగా డబ్బు వచ్చిందన్న ఆరోపణ అసత్యం అని వెల్లడించారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్. జె. డబ్ల్యూ.హెచ్. ఆర్.సి ప్రతినిధులు





**నిజామాబాద్, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణని నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మెన్ డా. గంప హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా. నోముల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ ద్వారా ప్రజలకు వాళ్ళ హక్కుల గురించి అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకు వస్తున్నామని తెలియచేశారు. సమాజంలో ఎక్కడా కూడా మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. సిపి సత్యనారాయణ మాట్లాడుతూ మేము మీకు ఎల్లవేళలా అండగా వుంటామని, ప్రతి ఒక్కరూ తమ హక్కుల గురించి తెలుసుకోవాలని కోరారు. నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్ మాట్లాడుతూ ప్రతి మానవుడు వారి కులం, మతం, జాతీయత, రంగు, లింగం, మతం, విశ్వాసాలు లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఈ హక్కులకు అర్హులు అన్నారు. ప్రతి దేశానికి ఈ విలువలను రక్షించే, గౌరవించే చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మన్ డా. గంప హన్మ గౌడ్, డాక్టర్ నోముల సంపత్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి మానవుడి హక్కులు, స్వేచ్ఛలను వివరించడానికి, చారిత్రక పత్రం, మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన 1948లో స్థాపించబడిందని తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పంద పత్రంపై యు డీ హెచ్ ఆర్ ఐక్యరాజ్యసమితిలోని మొత్తం 192 మంది సభ్యులు సంతకం చేశారన్నారు. ప్రతి మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఈ హక్కులు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ హనుమ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నోముల సంపత్ గౌడ్, ఉమెన్స్ విన్ రాష్ట్ర చైర్మన్ పూదరి రాజేశ్వరి, నిజామాబాద్ చైర్మన్ దత్తు గౌడ్, కమిటీ మెంబర్లు చైర్మన్లు మహిళా మణులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులు

- తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం
- ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి : మంత్రి హరీశ్‌రావు

**రంగారెడ్డి,అక్టోబర్6(శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమం చేసినా దానివెనక మానవీయ కోణం ఉంటుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు. దేశంలో ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదన్నారు. ఇంగ్లిష్ మీడియంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆడపిల్ల చదువుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలి పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని, ఇది విద్యావ్యవస్థలో సమూల మార్పుతెస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అన్ని పథకాలు సూపర్ హిట్ అని, ఒక పథకం అమలుచేసే ముందు ప్రజాకోణంలో ఆలోచిస్తారని చెప్పారు. అందుకే అవి విజయవంతం అవుతున్నాయని, సామాజిక మార్పునకు కారణమవుతున్నాయని తెలిపారు.

## కాంగ్రెస్, బిజెపిల నాయకుల మధ్య పోస్టర్ల రూపంలో విమర్శల పర్వం

**న్యూఢిల్లీ,అక్టోబర్6(శ్రీచక్ర) :**

దేశంలో సార్వత్రిక ఎన్నికలకు చాలా సమయం ఉన్నది. అయినా పార్టీల మధ్య రాజకీయ వేడి రగులుతున్నది. పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ హీటెక్కిస్తున్నారు. అధికార విపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్ మధ్య సామాజిక మాధ్యమాల్లోనూ పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది. ఇరుపార్టీల మధ్య ప్రస్తుతం పోస్టర్ వార్ కొనసాగుతున్నది. ప్రధాని మోదీని ఫొటోతో అతిపెద్ద అబద్ధాలకోరు ఎవరు? అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో కాంగ్రెస్ పార్టీ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. అదేవిధంగా బీజేపీ సమర్పిస్తున్న పీఎం నరేంద్ర మోదీ యాస్ జుమ్లా బాయ్ అంటూ మరో పోస్టర్‌ను ట్వీట్ చేసింది. అయితే దీనికి ప్రతిగా కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పది తలల రావణుడి రూపంలో ఉన్న పోస్టర్‌ను బీజేపీ తన అధికారిక ట్విట్టర్ హాండిల్‌లో ట్వీట్ చేసింది. దీనిపై పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడి పట్ల హింసను ప్రేరేపించేదిగా ఉందని విమర్శించారు. కాగా, రాజకీయాలను ఏ స్థాయికి తీసుకుపోవాలనుకుంటున్నారంటూ ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నిలదీశారు. మీ పార్టీ అధికారిక ట్విట్టర్ హాండిల్‌లో పోస్టు చేస్తున్న హింసాత్మక, రెచ్చగొట్టేలా ఉన్న ట్వీట్లను మీరు అంగీకరిస్తారా అంటూ ప్రశ్నించారు.

## విమానాల్లో కొందరి వింత ప్రవర్తన

- తోటి ప్రయాణికుల తీరుతో ఇబ్బందులు

**న్యూఢిల్లీ,అక్టోబర్6(శ్రీచక్ర) :**

విమానాల్లో కొందరు ప్రయాణికులు అనుచితంగా ప్రవర్తిస్తూ తోటి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు ఇటీవలే తరచూ చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి ఘటనే మరొకటి వెలుగులోకి వచ్చింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీ కి వచ్చిన ఎయిర్ ఇండియా విమానంలో ఓ వ్యక్తి తోటి ప్రయాణికులు, క్యాబిన్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించాడు. పంజాబ్ లోని జలంధర్‌కి చెందిన అభినవ్ శర్మ గత ఆదివారం న్యూయార్క్ నుంచి ఢిల్లీకి ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణించాడు. ఈ క్రమంలో తోటి ప్రయాణికులపై దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రశ్నించిన విమాన సిబ్బందితో దురుసుగా వ్యవహరించాడు. క్యాబిన్ సూపర్ వైజర్ అతన్ని హెచ్చరించగా.. ఆమెను పరుష పదజాలంత తిడుతూ హెచ్చరించాడు. ఫ్లైట్ ఢిల్లీలో ల్యాండ్ కాగానే సదరు ప్రయాణికుడిపై క్యాబిన్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఢిల్లీ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనంతరం అతడిని అరెస్ట్ చేశారు. కాగా, విమానాల్లో తరూచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్6(శ్రీచక్ర) :**

పన్నుదారుల డబ్బుతో ఓటర్లకు ఉచితాలను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు ఇచ్చింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఆ పిల్‌ను విచారించింది. ఎన్నికల సంఘం, రిజర్వ్ బ్యాంక్‌కు కూడా కోర్టు నోటీసులు జారీ చేసింది. రెండు రాష్ట్రాలు తమ ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత ప్రకటనలు చేస్తున్నాయని పిల్‌లో ఆరోపించారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వాలు ఓటర్లకు డబ్బును పంపిణీ చేయడం దారుణమని, ఎన్నికల వేళ ప్రతిసారి ఇదే జరుగుతోందని, పన్నుదారులపై ఆ భారం పడుతుందని పిల్ తరపున న్యాయవాది వాదించారు. ఉచిత హామీలను వ్యతిరేకిస్తూ భట్టూలాల్ జైన్ సుప్రీంలో పిల్ దాఖలు చేశారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

## ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**పాణ్యం, అక్టోబర్ 6(శ్రీచక్ర)**

ఎమ్మెల్యే. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని పాణ్యం మండలం నెరవాడ గ్రామంలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల శారదమ్మ,మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి,ఎంపీపీ హుస్సేన్ బి,వైస్ ఎంపీపీ పార్వతమ్మ,మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,జేసిఎస్ మండల కన్వీనర్ సుమంత్ రెడ్డి,వైఎస్సార్ సీపీ నాయకులు...చందమామ హొటల్ బాబు,శివారెడ్డి,ప్రతాప్ రెడ్డి,ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,ప్రసాద్ రెడ్డి,రమణారెడ్డి, శేషిరెడ్డి,సుధాకర్ రెడ్డి,జ్యోతి ఈశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి,సురేంద్ర రెడ్డి,పాలెం చంద్రా రెడ్డి,పిన్నపురం సత్యాలు,భూపణపాడు నాగశేషులు, గగ్గుటూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంకా పలువురు గ్రామ మరియు మండలంలోని వైఎస్సార్



సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటిరీలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి

**పెద్దకడబూరు, అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఐఎన్ టీయుసి జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నర్సింహులు అన్నారు . శుక్రవారం పెద్దకడబూరులోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలోను, జిల్లాలో పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు. వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఐఎన్ టీయుసి జిల్లా కమిటీలో పెద్దకడబూరుకు సముచిత స్థానం దక్కినందుకు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయుసి జిల్లా ఉపాధ్యక్షులు జోసఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు, ఐఎన్ టీయుసి మండల అధ్యక్షులు దయ్యాల హాజీజ్, నాయకులు నాగరాజు, చిరంజీవి,



ఫిలిప్, అంజినయ్య, నరసప్ప, రామాంజనేయులు, లక్ష్మన్న, తిక్కన్న రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సహకరించండి





## కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష

**కర్నూలు స్పోర్ట్స్ , అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**

కర్నూలు అభివృద్ధికి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష కోరారు. కర్నూలు ప్రగతి సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రాం" లో భాగంగా శుక్రవారం కర్నూలులోని ప్రముఖులలైన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మద్దిలేటి, అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి వరప్రసాద్, మాజీ కార్పొరేటర్ శ్రీరాములు, మాజీ డిప్యూటీ మేయర్ అబ్దుల్ రజాక్ ను శ్రీహర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు రాజధాని త్యాగం చేసిన నాటి నుండి నేటి వరకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగక అనే సమస్యలతో కొట్టిమిట్టాడుతుందన్నారు. కర్నూలుకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కెపిఎస్ చేస్తున్న కృషికి అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ సభ్యులు శ్రీను, హరినాథ్, భార్గవ్, డాక్టర్ మధు, ప్రేమ్, నరేష్ పాల్గొన్నారు.

# కారల్ మర్క్స్ నగర్ ప్రజలకు తప్పకుండా న్యాయం చేస్తా... టి.జి భరత్

**కర్నూలు, అక్టోబర్ 6(శ్రీచక్ర)**

తాను ఎమ్మెల్యే అవ్వగానే కారల్ మర్క్స్ నగర్ ప్రజల సమస్యలు తీరుస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 48 వ వార్డులోని కారల్ మర్క్స్ నగర్లో ఆయన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలను టి.జి భరత్ తో మొరపెట్టుకున్నారు. ప్రజల సమస్యలు తీరాలంటే తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నేను అధికారంలోకి వస్తే సమస్యలు తీరుస్తానని వారికి హామీ ఇచ్చారు. కర్నూల్లోని చాలా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలు మారుతాయన్నారు. ఓటు వేసే సమయంలో ప్రజలు ఆలోచించాలని చెప్పారు. ఎవరో చెప్పే మాయమాటలు నమ్మొద్దని సూచించారు. ఇంటింటికి వచ్చి ప్రజలను కలిసిన టిజి భరత్ కు స్థానికులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. పబ్లిక్ కుళాయిలు లేవని చెప్పారు. హౌసింగ్ బోర్డ్ లో ఇరుక్కుపోయిన ఇళ్ల పట్టాలు విడిపించాలని కోరారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకునేందుకు ఏదైనా ఏర్పాటు చేయాలని కోరగా.. టిజి భరత్ స్పందించి కమ్యూనిటీ హాల్ తరహాలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇతర



సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, అబ్దుల్, గుర్రప్ప, సద్దాం, అంజాద్, భాస్కర్, మద్దిలేటి, నాయుడు, హుసేన్, మహమ్మద్, చిన్న బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఫిష్ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ద్వారంపూడి

**కాకినాడ, అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**

ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా కల్పించే సబ్సిడీని సద్వినియోగం చేసుకుని యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. కాకినాడ డైరీఫారం సెంటర్, పాముంరాలతూము జంక్షన్ లలో ఏర్పాటు చేసిన ఫిష్ స్టాల్స్ ( మినీ రిటైల్ అవుట్ లెట్ ) ను ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. రూ. 1.75 లక్షలు ఖర్చుతో ఏర్పాటు చేసిన ఈ ఫిష్ స్టాల్స్ కు లబ్ధిదారుని వాటాగా 10% మాత్రమే సమకూర్చుకుంటే సరిపోతుందని, 75 శాతం మత్స్య శాఖ ద్వారా ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుందన్నారు. 15% బ్యాంకు రుణంగా పొందవచ్చునని ఎమ్మెల్యే చెప్పారు. తక్కువ పెట్టుబడి, ఎక్కువ సబ్సిడీ సమకూర్చడం ద్వారా యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఇటువంటి పథకాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న,జెసిఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, జిల్లా మత్స్య శాఖ అధికారి సత్యనారాయణ, ఎఫ్.డి.ఓ నూకరాజు, స్థానిక నాయకులు వాసుపల్లి కృష్ణ,వాసుపల్లి రాంబాబు, ఎరిపల్లి సీతారామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ సెరిబ్రల్ పాలిస్ దినోత్సవం

## హాజరైన కమిషనర్ భార్గవ్ తేజ్



**కర్నూలు, అక్టోబర్ 6(శ్రీచక్ర)**

నగరంలోని స్థానిక ప్రకాష్ నగర్ లో గల అంబికా శిశు కేంద్రంలో శుక్రవారం ప్రపంచ సెరిబ్రల్ పాల్సీ దినోత్సవాన్ని నిర్వంచారు. నగర మునిసిపల్ కమీషనర్ భార్గవ్ తేజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి అక్కడి చిన్నారులతో కొంత సమయం గడిపి, వారితో ముచ్చటించారు. అవరోధ రహిత రహదారులు, పరిసరాలపై అవగాహన కల్పించడానికి, అంబికా శిశు కేంద్రం సంస్థ నుండి ప్రకాష్ నగర్ ముఖద్వారము వరకు వీల్ చైర్స్లో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అంబికా శిశు కేంద్రం చిన్నారులు,సిబ్బంది,కమీషనర్ భార్గవ్ తేజతో కర్నూల్ టుటౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు గోపీనాథ్, ప్రేమ పాల్గొన్నారు.

# వైఎస్సార్ భీమా పథకం పేదలకు వరం



**పెద్దకడబూరు, అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**

వైఎస్సార్ భీమా పథకం పేదలకు వరం లాంటిదని గ్రామ సర్పంచ్ హనుమంతు, వైసీపీ నాయకులు నాగప్ప అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో మృతుడు పరశప్ప కుటుంబానికి వైఎస్సార్ భీమా పథకం కింద తక్షణ సహాయంగా 10 వేల రూపాయల నగదును భార్య లింగమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో యజమాని మృతి చెందితే ఆ కుటుంబం వీదిన పడకుండా వైఎస్సార్ భీమా పథకం ద్వారా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి 30 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు

**పెద్దకడబూరు, అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండలానికి 30 క్వింటాళ్ల జీజె 11 రకం శనగ విత్తనాలు మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక క్వింటం పూర్తి ధర 8100 రూపాయలు కాగా 40 శాతం రాయితీతో 3240 రూపాయలు మినహాయించి రైతులు 4860 రూపాయలు కట్టవలసి ఉంటుందన్నారు. శనగ విత్తనాలు కావలసిన రైతులు ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అలాగే ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీ నమోదు చేసుకోవాడాని ఈనెల 9 వరకు సమయం ఉందని, పంట నమోదులో రైతులు తమ పేర్లను సరిచూసుకోవాలని సూచించారు . అలాగే అర్హత కలిగిన కౌలు రైతులు రుణాల కొరకు చిన్నతుంబలం లేదా పెద్దకడబూరు సొసైటీ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# లారీ, బోలెరో ఢీ?.యువకుడు మృతి

**గూడూరు, అక్టోబర్ 6 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్ పోలీసులు మరియు రైల్వే పోలీసుల పోలీసుల సమాచారం మేరకు జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీని ప్రమాదవశాత్తు బొలెరో వాహనం ఢీకొనడంతో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, పొదూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే 30 సంవత్సరాల యువకుడు మృతి చెందాడు . అదేవిధంగా గూడూరు పట్టణ పరిధిలోని హోసన్న ప్రార్థన మందిరం సమీపంలో సుమారు 30 సంవత్సరాల వయసు కలిగిన యువకుడు గుర్తుతెలియని రైలు కిందపడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది . అదేవిధంగా గూడూరు రైల్వే జంక్షన్ మొదటి ప్లాట్ ఫామ్ పై న్యూఢిల్లీ నుండి చెన్నై వెళుతున్న జిటి ఎక్స్ప్రెస్ రైలు కింద పడి నెల్లూరు నగరం మూలాపేట ప్రాంతానికి చెందిన 64 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుడు సుబ్బారావు మరణించాడు . ఈ మేరకు రైల్వే పోలీసులు మరియు రూరల్ పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

# బొబ్బూరి శ్రీనువాసులు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**శ్రీచక్ర, సిఎస్ పురం**

సీఎస్ పురం గ్రామానికి చెందిన బొబ్బూరి శ్రీనివాసులు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ %డ%కరెస్పాండెంట్ కదిరి పార్ధసారథి, మాజీ యంపిటీసీ మూరం కాశిరెడ్డి, గొను చంద్రశేఖర్ రెడ్డి, మాజీ నీటి సంగం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, తోట రమణయ్య, బోయన మహేంద్ర,కదిరి నరసింహ, ఎన్. శ్రీనివాస రావు, బండ్ల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదు




**శ్రీచక్ర మార్కాపురం**

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మార్కాపురం బాలుర ఉన్నత పాటశాల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న .యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుచు అధికారంలోకి రాక ముందు సీఎం జగన్మోహన్ రెడ్డి ఉపాద్యాయులు,ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చారు.నేడు కనీసం వారితో మాట్లాడటానికి కూడా వారికి సమయం లేదన్నారు? సీ పీ యస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తాం అని నేడు జి పి ఎస్ ప్రకటించడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.పైగా మంత్రులు ఉపాధ్యాయులను హేళన చేసేలా మాట్లాడడము సరికాదు అన్నారు ఎవరు అడగకుండానే రిటైర్మెంట్ వయసు 62 కు పెంచి నిరుద్యోగులను అన్యాయం చేశారు అన్నాడు.ప్రభుత్వ విద్యారంగం బాగుండాలని యు.పి.ఎఫ్ కోరుకుంటుంది.కానీ నాడు నేడు ద్వారా పాటశాల భౌతిక వసతుల కల్పన చేసి ఖాళీ పోస్టులు భర్తీచెయ్యకపోవడం,1,2తరగతులను సెపరేట్ చేసి ప్రాథమిక పాఠశాల వ్యవస్థను మూసివేత దిశగా తీసుకువెళ్లినఘనతఈప్రభుత్వానిదే అన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే ఏ ప్రభుత్వ విధానాన్ని అయిన మేము విమర్శిస్తాము,మా హక్కులకు భంగం కలిగితే పోరాటం చేస్తాం.అంత మాత్రాన మమ్ములను శత్రువులుగా చూడడం సరికాదని అధికారపార్టీ నేతలకు హితవు పలికారు.ఉద్యోగులు,ఉపాధ్యాయులు,ప్రజలు కలిస్తేనే ప్రభుత్వం.అది గుర్తించి అధికార పార్టీ నేతలు ఉపాధ్యాయులను బహిరంగ వేదికలపై వేలెత్తి చూపడం ఆపాలని కోరారు.జీతాలు పెన్షన్లు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నట్ల అన్నారు.మీగడ వేంకటేశ్వర రెడ్డ

# క్షయ వ్యాధి గ్రస్తులకు, పోషకాహార కిట్లు పంపిణి



**శ్రీచక్ర సైదాపురం**

నెల్లూరు జిల్లా సైదాపురం మండల కేంద్రంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, శుక్రవారం నాడు, క్షయ భాదితులకు, వైద్యురాలు శ్రావణి ఆధ్వర్యంలో, పోషకాహార పదార్థాలు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ,యస్. ఈ ఐ యల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ఆహార పదార్థాల పంపిణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఆరు నెలల పాటు,ఈ సంస్థ ఆధ్వర్యంలో అందించనున్న ఈ ఆహార పదార్థాల పంపిణి ఇప్పటికే, రెండు నెలలు పూర్తి చేసుకుందన్నారు. సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఇప్పటి వరకు 21 మంది క్షయ వ్యాధి గ్రస్తులు ఉన్నట్లు గుర్తించామని, వీరందరికి ప్రభుత్వం తరపున మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆమె తెలిపారు. వీరికి ప్రతి నెల పోషకాహార కిట్లను అందజేస్తున్నామని ఆమె వివరించారు.ఈ కార్యక్రమం లో, ఆమెతో పాటు, క్షయ వ్యాధి సూపర్ వైజర్ చిలక శ్రీనివాసులు రెడ్డి, ఏ. యన్. యమ్. ఆది లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల పార్టీలను గుడ్డిగా నమ్మితే నట్టేట మునిగినట్టే - డాక్టర్ తాతపూడి

**శ్రీచక్ర, కనిగిరి**

రాజ్యాంగ హక్కులను కాల రాసిన అగ్రకుల మనువాద రాజకీయ పార్టీలను గుడ్డిగా నమ్మినట్లయితే బహుజనులు నట్టేట మునిగినట్టేనని బహుజన సమాజ పార్టీ కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ అన్నారు. చంద్రబాబు నాయుడు కీచక పాలన నుండి విముక్తి చెందడానికి బహుజనులు గుడ్డిగా క్రైస్తవ ముసుగు తొడుక్కున్న జగన్మోహన్ రెడ్డి నిజస్వరూపాన్ని తెలుసుకోలేక బహుజనుల ఆత్మ బాంధవుడైన అంబేద్కర్ భావాజాలం విడిచి అగ్రకుల పార్టీలకు ఓటు వేయడంతో బహుజనులు అధ: పాతాళానికి తొక్కి వేయబడ్డారని డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ ఆవేదన వెలిబుచ్చారు. బహుజనుల ఆర్థిక మూలాలను దెబ్బతీసి, ఒక తరం పూర్తిగా అభివృద్ధి చెందాల్సిన విద్యాభివృద్ధిని బహుజనుల సంక్షేమ అభివృద్ధిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొగ్గలోనే తుంచి వేసిందని రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యంత వినాశన కాలమని డాక్టర్ ప్రభుదాస్ అభివర్ణించారు. ఎవరైతే చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోరో ఆ చరిత్రే గుణపాఠం నేర్పుతుందని చెప్పడానికి కమ్మరెడ్డిల పాలనే ఒక నిజమైన ఉదాహరణ అని, బహుజన పాలిత కులాలకు తమ భవిష్యత్తు పట్ల ఒక అవగాహన లేకపోతే సామాజిక అభివృద్ధికి పక్షవాతం వచ్చినట్లేదని ప్రభుదాస్ అన్నారు. మన బహుజన జాతుల పట్ల మనం నమ్మకాలు పెంచుకోకుండా అగ్రకుల పార్టీల పట్ల భ్రమలు కల్పించుకోవడం సామాజిక నేరం అవుతుందని ఆయన అన్నారు. దళితుల అనైక్యతకు కారకులెవరో మర్చిపోతే అది అత్యంత పెను ప్రభాతమే అవుతుందని, ఆంధ్రప్రదేశ్లో 25 సంవత్సరాల క్రితం ఒక్కటిగా ఉన్న దళితులను రాజకీయంగా ఎదగనీయకుండా చేయడం కోసమే చంద్రబాబు నాయుడు వర్గీకరణను ప్రోత్సహించారని , తరువాత వర్గీకరణ కారు చిచ్చుకు ఇంధనాన్ని సమకూర్చింది దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అని ఆయన అన్నారు. దోపిడీ కులాలు చాలా సుఖమయ జీవనంతో రాష్ట్ర సంపదను దోచుకుని హాయిగా సంపదను ఆస్వాదిస్తూ గత 76 సంవత్సరాల నుండి పాలకులుగా మారితే ఓటింగులో 85% ఉండి, ప్రత్యేక హక్కులు కలిగి ఉండి నేటికీ బహుజనులు పాలితులుగానే ఉండడం మన స్వయంకృతాపరాధమే నని బహుజనులు మన ఓటు మనమే వేసుకుని పాలకులుగా మారకపోతే మరింత పేదరికంలోకి, అంటరానితనానికి నెట్టి వేయబడతామని అలా జరగకుండా ఉండాలంటే వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో బహుజన సమాజ్ పార్టీనీ గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ పునరుద్ఘాట్నించారు.




# ఏ.పీ.జీ.బీఆధ్వర్యంలోఖాతాదారులకు మెరుగైన సేవలు

**శ్రీచక్ర మార్కాపురం**

రీజినల్ పరిధిలో రూ 668 కోట్ల రుణాలు మంజూరు.ఆ బ్యాంకు చైర్మన్ రాకేష్ కాశ్యప్ వెల్లడి రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కార్పొరేట్ బ్యాంకు బ్యాంకులకు ధీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు విస్తృతమైన సేవలను అందిస్తుందని ఆ బ్యాంకు చైర్మన్ రాకేష్ కాశ్యప్ అన్నారు. ఏపీజీబీ మార్కాపురం రీజినల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శుక్రవారం స్థానిక టిడిపి కళ్యాణ మండపంలో ఆ బ్యాంకు ఖాతాదారులకు రూ 668 కోట్ల విలువ చేసే వివిధ రుణాలను ఆయన అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది జిల్లాలలో 551 శాఖలతో రూ 44 వేల కోట్లతో వ్యాపారాన్ని చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని, అందులో భాగంగా వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూనే మరోవైపు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా పరిపుష్టి సాధించే దిశగా ముందడుగు వేయాలని కోరారు. ఏపీజీబీ బ్యాంకు అంటే గతంలో కేవలం వ్యవసాయ రంగానికి సంబంధించిన క్రాఫ్ లోన్లు, డ్వాక్రా మహిళలకు రుణాలను అందించే శాఖగా పేరు ఉండేదని అన్నారు. అయితే ప్రస్తుతం ఇతర బ్యాంకులతో పాటుగా తాము కూడా వ్యవసాయ రంగానికి అలాగే ఫిషరీస్, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు, ప్రగతి టెక్స్టైల్స్, ప్రగతి గ్రానైట్, ప్రగతి ఆగ్రో ప్రాసెసింగ్, స్టోన్ కటింగ్ తదితర అన్ని రకాల వ్యాపారలకు రుణాలను మంజూరుచేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే ఏపిజీబి హౌసింగ్ పాటుఇతరవ్యాపారాలకుఋణాలను ఇస్తున్నామని అన్నారు. అలాగే ఇతర బ్యాంకుల కన్నా ఫిక్స్ డిపాజిట్లకు తాము ఎక్కువగా వడ్డీ రేటు ఇస్తున్నామని, కావునఈసౌకర్యాన్నివినియోగించుకోవాలని ఖాతాదారులకు ఆయన సూచించారు. సాంకేతిక విప్లవం పుంజుకుంటున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తాము కూడా డిజిటల్ సేవలను ఖాతాదారులకు అందిస్తున్నామని, అందులో భాగంగా బ్యాంకు రాకుండానే ఖాతాదారులుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. గతంలో వ్యక్తిగత రుణాలు క్రింద కేవలం రూ 2 లక్షలు మాత్రమే ఇచ్చేవారమని, అయితే ప్రస్తుతం వారి వ్యాపార లావాదేవీలను పరిశీలించి రూ 50 లక్షల వరకు రుణాలను అందిస్తామని అన్నారు. ఎపిజీబి ఖాతాదారుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ఏడున్నర లక్షల వరకు హామీ లేకుండానే ఋణం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఏపీజీబీ రీజినల్ మేనేజర ఇ .శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ రీజినల్ పరిధిలో 50 బ్రాంచీలు ఉండగా, వాటి ద్వారా రూ 3,700 కోట్ల వ్యాపారం చేస్తున్నామని, అందులో రూ 2,200 కోట్లు రుణాల క్రింద ఇవ్వగా , రూ 1,500 కోట్ల మేరకు డిపాజిట్ల రూపంలో సేకరించామని అన్నారు. బ్యాంకు రుణాలను ఫోన్ పే ద్వారా చెల్లించే సదుపాయం కూడా ఉందని రీజినల్ మేనేజర్ ఇ .శ్రీనివాస ప్రసాద్ ఖాతాదారులను సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీజీబీ బ్రాంచి మేనేజర్లు ప్రసాద్, రామకృష్ణారావు, సురేష్ కుమార్ రెడ్డి మరియు రీజినల్ కార్యాలయం అధికారులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి పంట గట్టెక్కేనా...?

**పెరిగిన పెట్టుబడులు భారం... ఆందోళనలో రైతులు**

**శ్రీ చక్ర మర్రిపాడు**

రెండేళ్ల నుంచి బహిరంగ మార్కెట్లో మిర్చి కి మంచి డిమాండ్ ఏర్పడడం అందుకు తగ్గ ధర లభిస్తునడంతో మండలంలోని రైతులు మిర్చి సాగుకు మొగ్గ చూపుతున్నారు. గత ఏడాది మిర్చి క్వింటాకు రూ.25000 వరకు ధర పలికి చివరకు 16 వేలకు పడిపోయింది. ధర పలికిన తెగులు వల్ల దిగుబడులు తగ్గిపోయి పెట్టుబడులు రావడమే గగనం అయ్యింది. అయినా రైతులు ఈ ఎడాది మిర్చి పంట వైపు ముగ్గ చూపి వేలాది ఎకరాలు సాగు చేస్తున్నారు. సాధారణంగా మిర్చి పైరుకు నాటిన 60 రోజుల తర్వాత తెగుళ్ళ సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ ఈ ఏడాది మొక్క దశలోని ఆకు ముడత సోకి కూచించుకుపోతున్నాయి. మానుకుల్లు కారణంగా నెలరోజుల వయస్సు ఉన్న మొక్కలు ఎండిపోతున్నాయి. వాతావరణ మార్పులు తెగులు కారణమని తెలుస్తుంది. నెలరోజుల క్రితం వేసిన మిర్చి పంటకు తెగులు సోకి మొక్కలు ఎదుగుదల లోపించింది. నివారణ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసి పురుగు మందులు వాడుతున్న ఫలితం కానరావడం లేదు.

అపరాలు,వాణిజ్య పంటలతో పోలిస్తే మిర్చి సాగు ఏట భారంగా మారుతుంది. కౌలు రైతులకు అధనంగా కౌల్ రూపంలో భారం పడుతుంది. గతంలో ఎకరా కౌల్ పదివేలు ఉండగా, ఈ ఏడాది 20,000 నుంచి 30,000 వరకు పెరిగింది. ఎరువులు,పురుగు మందులు, కూలీలు ఖర్చు మరింత అధికమైంది. అపరాల వాణిజ్య పంటకు ఎకరాకు రూ. 50వేలు ఖర్చు అయితే, మిర్చి పంటకు 2.50 లక్షలు వరకు ఖర్చు అవుతుందని చివరకు పెట్టుబడులు తిరిగి వస్తాయన్న గ్యారెంటీ లేదని రైతులు వాపోతున్నారు.

**పంటపై తెగుళ్లు దాడి..**

ఈ ఏడాది ఆరంభంలోనే పైరుకు తెగులు సోకుతున్నాయి. మందులు పిచికారి చేస్తున్న మొక్కలు కోలుకోవడం లేదు. వాతావరణ మార్పులు కారణంగా మిర్చి



పంటకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. తెగుళ్ల భారీ నుంచి పంటను రక్షించుకునేందుకు సస్య రక్షణ చర్యలు తీసుకుంటున్న ఫలితం లేదు. ఇప్పటికే వేలాది రూపాయలు మందులు పిచికారి చేశాం.

– చల్లా.వెంకటసుబ్బారెడ్డి

మిర్చి రైతు డిసిపల్లి

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**శ్రీ చక్ర మర్రిపాడు**

మర్రిపాడు మండలంలోని కదిరినాయుడు పల్లి కాంప్లెక్స్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉత్తమ ఉపాధ్యాయలుగా అవార్డులు పొందిన కంభం.విజయా రెడ్డి,మాగంటి.సుబ్బయ్య,స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందిన మహిమలూరు.సూర్య ప్రకాష్,సి.ఆర్.పి గా పనిచేస్తూ సీఎంఆర్టీ గా మండల విద్యాశాఖకు బదిలీపై వెళ్లిన ఇరుపోతు.భాగ్యమ్మ లను పడమటి నాయుడు పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు కదిరి నాయుడు పల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధినిర్వహణలో ఎంతో నిబద్ధతతో,అంకితభావంతో పనిచేసే అందరి మన్ననలను పొందారని,విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని,వారి సేవలను ఘనంగా కొనియాడారు.అనంతరం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు వారిని శాలువ,పూలమాల మరియు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మున్నెల్లి.రవి,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,ఎం.ఆర్.జీ రాజేంద్ర కుమార్,కాంప్లెక్స్ సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి,సీఎంఆర్టీ కస్తూరయ్య,మండల విద్యాశాఖ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసులు,కాంప్లెక్స్ పరిధిలోని అందరు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేపల్లిలో కోట్ల భూ కుంభకోణం : మంత్రి కాకాణిపై సోమిరెడ్డి విమర్శలు

**శ్రీచక్ర నెల్లూరు**

నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులు భారీ భూ కుంభకోణాలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. అధికారులు చూస్తూ ఊరుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. నెల్లూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో సోమిరెడ్డి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గడచిన నాలుగేళ్లలో నెల్లూరుజిల్లాలో భూ కుంభకోణాలు పెరిగిపోయాయని, వైసీపి ఎమ్మెల్యేలు, నేతలు రాబంధుల్లా వాలి భూములను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన అసైన్డ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులు నిరుపేదల భూములను కాజేస్తున్నారన్నారు. రామదాసు కండ్రిగలో కోటి రూపాయల విలువజేసే 57 ఎకరాల భూమిని నిరుపేదలైన వాటి యజమానులను బెదిరించి కేవలం 15లక్షలకే మంత్రి కాకాణి కొనుగోలు చేశారని ఆరోపించారు. అసైన్డ్ భూములైన ఆ భూమి రికార్డులను మంత్రికి అనుకూలంగా రెవెన్యూ అధికారులు మార్చేస్తున్నారని చెప్పారు. మంత్రి చెప్పిన ప్రతీ అడ్డమైన పనిచేసే అధికారులు భవిష్యత్తులో ఇబ్బందుల్లో పడుతారని హెచ్చరించారు. జగన్ మాట విన్నఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి సైతం జైలుకు వెళ్లిందని సోమిరెడ్డి గుర్తు చేశారు. నిజాయితీ గత అధికారులు సర్వేపల్లిలో పనిచేయలేకపోతున్నారని పేర్కొన్నారు. మంత్రి కాకాణి మాటలు విని కొందరు అధికారులు కోర్టు ఆదేశాలను కూడా అమలు చేయడం లేదని చెప్పిన సోమిరెడ్డి%ా% కొందరు అధికారులకు కోర్టు జరిమానా విధించిన




విషయాన్ని గుర్తు చేశారు. అనేక మంది అధికారుల పదోన్నతులు నిలిచిపోయాయని వెల్లడించారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసే భూ కుంభకోణాలకు అధికారులు సహకరించవద్దని లేదు ఆయన చెప్పినట్లే చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని సోమిరెడ్డి హెచ్చరించారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

# పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

## పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ కె.లక్ష్మణరావు

**శ్రీ చక్ర మర్రిపాడు**

మర్రిపాడు మండలంలోని డీసీపల్లి పొగాకు బోర్డ్ నందు శుక్రవారం నాడు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ లక్ష్మణరావు, పొదలకూరు శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, కె.వి.కె, నెల్లూరు శాస్త్రవేత్త శ్రీమతి.శివజ్యోతి, వ్యవసాయాధికారి మర్రిపాడు రామ్మోహన్,పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి. రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ లక్ష్మణరావు మాట్లాడుతూ పొగాకు ధరలు వివిధ దేశాలలో పొగాకు సాగు,దిగుబడి, నాణ్యత మరియు అనేక అంతర్జాతీయ అంశాలపై ఆధారపడి ఉంటాయని, పొగాకు ధరలు స్థిరమైన ఆదాయ వనరులుగా పరిగణించరాదని, పొగాకు పంటను పొగాకు బోర్డు అనుమతించిన విస్తీర్ణం 2.9 హెక్టార్లు ఒక బ్యారన్ కి అనుమతించిన పంట 3650 కేజీలకు ఒక్క బారన్ కు మాత్రమే పండిచవలనని, పొగాకు పంట పెరగటం వలన ధరలు తగ్గే అవకాశం ఉందని.పొగాకు పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు పై దృష్టి సాధించాలని తెలిపారు. అనంతరం ఎ.అర్.ఎస్ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి రైతు భూసారాన్ని పెంచుతూ పచ్చి రొట్టె ఎరువులు తప్పనిసరిగా పెంచుకోవాలని. పొగాకు పంట బదులు ప్రత్యామ్నాయ పంటలైన కంది,మినుము, శెనగ, వంటి పప్పు ధాన్యాలను పండించడం ద్వారా మంచి లాభాలు చేకూరుస్తాయని తెలియజేశారు. కె . వి.కె.శాస్త్రవేత్త శివజ్యోతి మాట్లాడుతూ అంతర్జాతీయంగా పొగాకు పంటకు ఆంక్షలు విధిస్తూ పొగాకు పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి పెంచాలని అవసరం ఉందని ప్రత్యామ్నాయ పంటలైన చిరు ధాన్యాలు జొన్న, సజ్జ,రాగి మరియు పామాయిల్ ,వేరుశనగ వంటి నానే ధాన్యాలు వేసుకోవచ్చుని, పామాయిల్ పైన ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలియజేశారు. వ్యవసాయ




అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పలు రకాలు పథకలు ఇస్తుందని వాటిని ప్రతి రైతు సక్రమంగా వినియోగించుకోవాలని రైతుల కు విత్తనాలు, ఎరువులును ఆర్.బి.కె ద్వారా సరఫరా చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొగాక బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉద్య వార్షికోత్సవాలు తరలిరండి.. విజయవంతం చేయండి

ఉద్య వార్షికోత్సవాలు గోడ పత్రికను విడుదల చేసిన..

రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు తిపిరి బోయిన రమేష్ యాదవ్

**శ్రీ చక్ర నెల్లూరు**

నెల్లూరులోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు తిపిరి బోయిన రమేష్ యాదవ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూనిటీ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ యాదవ్స్ ఆర్గనైజేషన్ నాలుగో సంవత్సరం పూర్తి చేసుకొని 5వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా ఎనిమిదో తేదీన ఆదివారం నాడు హైదరాబాదులోని శుభం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నాగుల్ లో జరగనున్న ఉద్య వార్షికోత్సవాలు ఉభయ రాష్ట్రాల్లోని యాదవ్ వంశీకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. యూనిటీ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ యాదవ్స్ ఆర్గనైజేషన్ ద్వారా దేశంలోని యాదవ్ వంశీకులను వారి అభివృద్ధికి సహాయ సహకారాలు సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం యాదవ్ వంశీకులు యువతీ యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అన్ని రంగాల్లో అట్టడుగులో ఉన్నందున వారి అభివృద్ధి కోసం ఉద్య వ్యవస్థాపకులు మేకల చంద్రశేఖర్ యాదవ్ మరియు కు వ్యవస్థాపకులు మేక లలిత యాదవ్ సంస్థ ను ఏర్పాటు చేసి తద్వారా దేశంలోని యాదవ్ వంశీకులను ఏకం చేస్తూ వారి కుటుంబాల యొక్క ఆర్థిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా గత నాలుగేళ్లుగా కృషి చేస్తుందని తెలిపారు. అందువలన నెల్లూరు జిల్లాలోని యాదవ్ వంశీకులు మరియు ఉభయ రాష్ట్రాల్లోని యాదవ వంశీకులు అలాగే దేశంలోని పలువురు యాదవ్ వంశీకులు పాల్గొంటున్నారని తెలిపారు. అందువలన యాదవ్ వంశీకులు యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉద్య ద్వారా భవిష్యత్తులో యాదవ సోదరులకు ఎటువంటి కష్టం వచ్చినా పరిష్కరించుటకు ఈ యొక్క సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉండొద్దని అన్నారు. ఉభయ రాష్ట్రాల్లో యాదవ సోదరులకు యువతీ యువకులకు




ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అలాగే వారి యొక్క కష్టాలను పరిష్కరించుటకు నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అందుకు ఏ సమయంలో అయినా నన్ను సంప్రదించవచ్చుని తెలిపారు. అనంతరం ఉద్య వార్షికోత్సవాలు గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో లలితా రామ్ యాదవ్, పెయ్యల పవన్ కుమార్ యాదవ్, సుజిత్ యాదవ్, రమేష్ యాదవ్ ,దినేష్ యాదవ్, మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# భీమవరం విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు

దసరా ఉత్సవాల బ్రోచర్ విడుదల

**భీమవరం అక్టోబర్ 6 శ్రీచక్ర**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో బుధవారం మార్కెట్ ఓవర్ బ్రిడ్జి కింద వేంజెచిసి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి మహిళల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కామాక్షమ్మ వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆలయం లో దేవి శరన్నవరాత్రీలు వార్షిక మహోత్సవాలు భీమవరం విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 15వ తారీకు నుండి ఉత్సవాలు ప్రారంభిస్తున్నామని అధ్యక్షులు తమిరి శరత్ అన్నారు. ఈ మేరకు భీమవరం శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దసరా మహోత్సవ ఆహ్వాన పుస్తకాలను విశ్వబ్రాహ్మణ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు భక్తులు ఆవిష్కరించారు.అధ్యక్షులు తమిరి శరత్ సెక్రెటరీ అనుపోజు మురళీకృష్ణ, కోశాధికారి తమిరి సుబ్రహ్మణ్యం లు మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తులు దాతల సహకారంతో దేవి శరన్నవరాత్రులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని 15 తారీకు నుండి నవంబర్ మూడో తారీకు వరకు సాంస్కృతి కార్యక్రమాలు కుంకుమ పూజలు జానపద నృత్యాలు హరికథలు నాటకాలు వివిధ జిల్లాలు రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులతో కనులు విందుగా నిర్వహిస్తామని ఆఖరి రోజు మూడో తారీఖున పదివేల మందికి అఖండన్న సమారాధన నిర్వహిస్తామని తెలిపారు ముఖ్యంగా ప్రతి శుక్రవారం దాతల సహకారాలతో 300 మందికి అన్న సమారాధన నిర్వహిస్తున్నామని అమ్మవారిని దర్శించుకొని ఈ కార్యక్రమాలను



దిగ్విజయం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం పట్టణం విశ్వబ్రాహ్మణ సంఘం అనుబంధంతో విశ్వబ్రాహ్మణ యువజన సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం కు వెళ్లి సంఘీభావం తెలిపిన వేములపాటి మణికుమార్



**శ్రీ చక్ర ఉదయగిరి కొండాపురం**

ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురం మండలానికి చెందిన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధికార ప్రతినిధి వేములపాటి మణికుమార్ గురువారం నాడు రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనమ్మను కలిసి అక్రమ అరెస్టుకు సంఘీభావం తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని జరుగుతున్నటువంటి కార్యక్రమాలు దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాకుండా ఉదయగిరి నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని బాబు కు బహుమతి ఇస్తామని తెలియజేశారు. కొండాపురం మండల అధ్యక్షులు మామిళ్లపల్లి ఓంకార్ అన్న ఆధ్వర్యంలో బాగా కలిసి పని చేస్తున్నామని ఇటీవల మా మండలం లో జరిగిన కార్యక్రమంలో మేము అందరం చేసిన ప్రతిజ్ఞ వీడియో ను చూపించి కష్ట పడి అందరం కలిసి పనిచేసి ఉదయగిరి నియోజకవర్గం లో మళ్లీ బొల్లినేని రామారావును తిరిగి ఎమ్మెల్యే గా గెలిపించుకొని బాబు ను ముఖ్యమంత్రి చేసుకుంటామని అన్నారు. అలాగే కొండాపురం మండల అధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కొండాపురం మండలం నుంచి తీసుకుని వస్తామని తెలియజేశారు.

# గర్భిణీలకు చంటి పిల్లలకు పౌష్టిగా ఆహారం అందించడమే జగనన్న లక్ష్యం.

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**వీరవాసరం అక్టోబర్ 6 శ్రీచక్ర**

అంగన్వాడి సెంటర్ ద్వారా రాష్ట్రంలో గర్భిణీలకు బాలింతలకు, చంటి పిల్లలకు పౌష్టిగా ఆహారం అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక అమలు చేస్తున్నారని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పేర్కొన్నారు శుక్రవారం వీరవాసరం మండలం మడుగు పోలవరం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడుగు పోలవరం గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శన ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టి ఆహారాలు చాలా బాగున్నాయని ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. అన్ని గ్రామాల కంటే ఈ గ్రామంలో పౌష్టికాహార తినుబండారాలను బాగా ప్రదర్శించారని మంచి రుచికరంగా ఉన్నాయనిపేర్కొన్నారు. తాజా కూరగాయలను పరిశీలించి వాన తినటం వల్ల కలిగే ఆరోగ్య విషయాలను అక్కడ ఉన్న వారికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనం పరమేశ్వరరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ పెనుమత్స గీత, డి. వరలక్ష్మి, వై వెంకటలక్ష్మి ఎస్తేరు రాణి, కె రాజేశ్వరి, బి బంగారి, పి రామలక్ష్మి ఏ లక్ష్మి కె ఇస్తేరు రాణి, ఎం.ఎల్ అన్నపూర్ణ, కే. సూర్యవతి, వి వెంకటలక్ష్మి, సిహెచ్ శ్రీలక్ష్మి, వైఎస్ పార్వతి, జీ లలిత, ఏ సూర్యప్రభ, కే.నాగలక్ష్మి, వై సరస్వతి, పి భవాని, ఎం సుజాత, ఏ అరుణ, జి సత్య కళ,కెవి మంగతాయారు, టి సావిత్రి, జి సుబ్బలక్ష్మి, వై విజయదుర్గా, ఈ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

**గూడూరు,అక్టోబర్ 6 శ్రీచక్ర**

తిరుపతి జిల్లా గూడూరు పట్టణ సమీపంలో జరిగిన పలు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది . కలకత్తా చెన్నై జాతీయ రహదారి పై గూడూరు పట్టణ సమీపంలోని పోటు పాలెం కూడలి వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించిన సంఘటన చోటుచేసుకుంది . గూడూరు పట్టణ పరిధిలోని హోసన్న ప్రార్థన మందిరం ప్రాంతంలో రైల్వే బ్రిడ్జి సమీపంలో రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది . అదేవిధంగా గూడూరు రైల్వేస్టేషన్లో ఒకటవ ప్లాట్ ఫామ్ పై ఒక రైలు కింద పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది . మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులు మరియు రైల్వే పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కోట్లాది రూపాయలతో పట్టణం అభివృద్ధి...

వేగవంతంగా టిడ్కో ఎస్టిపి ట్యాంకు నిర్మాణ పనులు...

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..



**భీమవరం అక్టోబర్ 6 శ్రీచక్ర**

కోట్లాది రూపాయలను వెచ్చించి భీమవరం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్నంలోని ఆరో వార్డు లో రూ 39 లక్షల నిధులతో గాదిరాజు వారి వీధిలో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ల కాలంలో భీమవరం పట్టణంలో ప్రతి వార్డులోను ప్రజల కోరిక మేరకు వారి సూచన మేరకు సిసి రోడ్లను, డ్రైన్లను నిర్మించడం జరిగిందన్నారు. కొత్తగా మరికొన్ని రోడ్ల నిర్మాణాలకు, ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని త్వరలోనే ఈ పనులకు నిధులు మంజూరు అవుతాయని అన్నారు. అదేవిధంగా టిడ్కో గృహాలకు సంబంధించి అక్కడి ప్రజలు వాడిన నీటిని శుద్ధిచేసి కాలువలోకి వదిలేందుకు నిర్మిస్తున్న ఎస్ టి పి ట్యాంక్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భీమవరం పట్నం జిల్లా కేంద్ర కావడంతో నిత్యం జిల్లా నలుమూలల నుండి ప్రజలు, వ్యాపారస్తులు తమ అవసరం నిమిత్తం భీమవరం వస్తున్న నేపథ్యంలో భీమవరం పట్టణాన్ని సుందరవరంగా తీర్చించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

# రాష్ట్రంలో ప్రజలందరికీ ఆరోగ్యానికి పెద్దపీట

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్.

మడుగు పోలవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం.



**వీరవాసరం అక్టోబర్ 6 శ్రీచక్ర**

మడుగు పోలవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అక్కడున్న వైద్యుల చేత బీపీ చెక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల వద్ద వైద్య సేవలు పొందాలని అన్నారు. అంతేకాకుండా అన్ని రకాల పరీక్షలు కూడా ఈ శిబిరంలో ఉచితంగా చేస్తున్నారని, ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్య శిబిరం వద్దకు వచ్చిన ప్రజలను ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. వారికున్న అనారోగ్య పరిస్థితులపై అక్కడ ఉన్న వైద్యులతో చర్చించి, మంచి వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనం పరమేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీటీసీ సభ్యులు అంగర కుటుంబరావు, గ్రామ ఉపసర్పంచ్ జొన్నల రాధాకృష్ణ, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ,తోకలపూడి గ్రామ సర్పంచ్ వీరవల్లి శ్రీనివాసరావు,అండలూరు బ్యాంక్ అధ్యక్షులు మానుకొండ ప్రదీప్ కుమార్,మండల వైసీపీ కన్వీనర్ కడలి ధర్మారావు, బండి బాలాజీ, మల్లుల పాటియ్య,, పోలిశెట్టి సత్యనారాయణ, చావ్వాకుల సత్యనారాయణ, గూడూరు ఓంకారం నూకల కనకారావు మతన కాశి, దంపనబోయిన అప్పారావు, కడలి శ్రీరాములు, కోడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# రాయికూదురు శివాలయంలో లక్ష బిల్వార్చన

**వీరవాసరం అక్టోబర్ 6 శ్రీ చక్ర**



రాయకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానము శివాలయము నందు శుక్రవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బ్రహ్మశ్రీ నుదురుపాటి కోదండ రామమూర్తి సీతామహాలక్ష్మి వేద పరిరక్షణ సమితి రాయకుదురు హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉమామూలేశ్వర స్వామి వారికి విశేష ద్రవ్యములతో అభిషేకములు ,లక్ష బిల్వార్చన వినాయకునికి గరిక పూజ ,పార్వతి దేవి వారికి లక్ష కుంకుమ పూజ అనంతరం స్వామివారికి అమ్మవారిని విశేష పుష్పములతో అలంకరించినారు. 12 రకములైన దివ్య హారతులు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో పీటలపై బ్రహ్మశ్రీ నుదురుపాటి బాలగంగాధర శాస్త్రి దంపతులు కూర్చుని జరిపించినారు. రాయకుదురు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన 15 మంది వేద పండితుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఘనంగా జరిగినవి. అనంతరం తీర్థప్రసాదాలు వినిమయము జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కాయల నాని బాబుగారు, బ్రహ్మశ్రీ నుదురుపాటి భానుమూర్తి గారు, బ్రహ్మశ్రీ నుదురుపాటి రామశర్మ గారు, బ్రహ్మశ్రీ సతీష్ కుమార్ శర్మ గారు, బ్రహ్మశ్రీ నియోగి శాస్త్రి గారు, పచ్చిగోళ్ళ ఉమామహేశ్వరరావు గారు, ఆలయ అర్చకులు శంకరమంచి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు

మొదటి విడత జలజీవన్ మిషన్ పథకంలో 20 కోట్లు తో పనులు...

ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

**భీమవరం, అక్టోబర్ 6 శ్రీచక్ర**

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం మడుగు పోలవరం లంకలో జల జీవన్ మిషన్ పథకంలో 19 లక్షల తొమ్మిది వేల నిధులతో నిర్మించిన పైపులైను ను, సంపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో ఇంటింటికి కులాయి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే మొదటి విడత జలజీవన్ మిషన్ పథకంలో రూ 20 కోట్లు నిధులు మంజూరు కాగా నియోజకవర్గ పరిధిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి పైపులైను వేస్తున్నారని ఆయన వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని, ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామానికి కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనం పరమేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీటీసీ సభ్యులు అంగర కుటుంబరావు, గ్రామ ఉపసర్పంచ్ జొన్నల రాధాకృష్ణ, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ,తోకలపూడి గ్రామ సర్పంచ్ వీరవల్లి శ్రీనివాసరావు,అండలూరు బ్యాంక్ అధ్యక్షులు మానుకొండ ప్రదీప్ కుమార్,మండల వైసీపీ



కన్వీనర్ కడలి ధర్మారావు, బండి బాలాజీ, మల్లుల పాటియ్య,, పోలిశెట్టి సత్యనారాయణ, చావ్వాకుల సత్యనారాయణ, గూడూరు ఓంకారం నూకల కనకారావు మతన కాశి, దంపనబోయిన అప్పారావు, కడలి శ్రీరాములు, కోడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# నడకతో మంచి ఆరోగ్యాన్ని పొందండి

-ఎస్ ఆర్ కె ఆర్ డైరెక్టర్ డాక్టర్ జగపతి రాజు!

**భీమవరం అక్టోబర్ 6 శ్రీ చక్ర,**

బీ విద్యార్థిని విద్యార్థులు శారీరక వ్యాయామం చేస్తూ చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ డా.ఎం జగపతి రాజు అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏఐసిటిఈ ద్వారా చేసిన సూచనల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 3కే వాక్తాన్ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని సృజన వాటిక నుండి కళాశాల ప్రాంగణమంతా ఫిట్ ఇండియా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు. ర్యాలీ సందర్భంలో డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానములో విద్యార్థి చదువుతోపాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా కళాశాల స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిందన్నారు. గతంలో జాతీయ స్థాయిలో ఏఐసిటిఈ నిర్వహించిన ఫిట్ ఇండియా ఛాలెంజ్ పోటీల్లో రెండు విభాగాలలో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. ఉదయం సాయంత్రం కూడా విద్యార్థిని విద్యార్థులు యోగ, వ్యాయామం క్రీడలు వంటి వాటిలో శిక్షణ పొందితే సంపూర్ణ ఆరోగ్యంతో అనుకొన్న లక్ష్యాలు సాధించ వచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ




సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, ఎన్ఎస్ఎస్ సహాయ కోఆర్డినేటర్ కె ఎన్ వి సత్యనారాయణ, మాధవరావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌ను చిత్రీకించడం దారుణం

**ప్రత్తిపాడు: అక్టోబర్ 6 ( శ్రీ చక్ర)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత యువ నాయకుడు రాహుల్ గాంధీ రావణాసురుడుగా చిత్రీకరించి సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేయడం బిజెపి పార్టీ కు తగదు అని పిసిసి మెంబర్ ధర్నాలకోట శీను ఖండించారు. తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పై చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలను నిరసిస్తూ ప్రత్తిపాడు లోని అంబేద్కర్ కళామందిర్ వద్ద శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దర్నాలకోట మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ కూడా ఎన్నో రాజకీయ కుట్రలో చేసినప్పటికీ కూడా ఎంతో శ్రమిస్తూ ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రజల బాగు కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న తమ నాయకుడిని రావణాసురుడుల చిత్రీకరించి సోషల్ మీడియాలో బిజెపి నాయకులు పెట్టడంపై ధ్వజమెత్తారు. ఇటువంటి చర్యలు మానుకోవాలని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బిజెపికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దాసరి సత్తిబాబు ఏనుగుపల్లి రాంబాబు ఎల్లంకి వీరబాబు, తదితర నాయకులు



కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అక్రమ, అరాచక పాలనపై జనం తిరగబడాలి

రిలే దీక్షా శిబిరంలో లో టిడిపి నేతలు..

**ప్రత్తిపాడు: అక్టోబర్ 6 ( శ్రీ చక్ర)**

జగన్‌రెడ్డి అక్రమ, అరాచక పాలనపై జనం తిరగబడాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం క్లస్టర్ ఐదుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్ష శిబిరం లో పాల్గొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ రిలే దీక్షా శిబిరంలో రాచపల్లి, ప్రతిపాడు, ఒమ్మంగి, గజ్జనపూడి, నాయకులు పాల్గొనగా 24వ దీక్షలో సత్య ప్రభ రాజా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును యావత్ ప్రపంచం ఖండిస్తూ రోడ్లపైకి వచ్చిన నిరసనను వ్యక్తం చేస్తుండడం బాబు గొప్పతనమని అన్నారు. ఐటీ అంటేనే బాబు అని, టీడీపీ వస్తేనే యువతకు ఉపాధి, ఉద్యోగాలు సాధ్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయాక రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో చూపించేందుకు చంద్రబాబు చేసిన కృషి అందరికీ తెలిసిందేనన్నారు. ఒక్కచాన్స్ అంటూ రాష్ట్రాన్ని దివాలా తీయించిన చేతగాని పాలకుడు జగన్‌రెడ్డి అన్నారు. అవినీతి, అరాచకంలో జగన్‌రెడ్డిని మించిన వారు మరొకరు లేరని ధ్వ జమెత్తారు. అసమర్థుల మాటలు విని అధికారులు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ పోతే భవిష్యత్‌లో తగినమూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షా శిబిరాన్ని విరమంప చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధరాజు గోపిరాజు, కొమ్ములు కన్నబాబు, యళ్ల విశ్వేశ్వరరావు, అమారాధి వెంకట్రావు, ఇళ్ళ




అప్పారావు,పల్లా గోపి,మూర చంటి, రావూరి తాతాజీ, గట్ల నాని బాబు రాజు, యళ్ల జగదీష్, సాధికార సమితి నాయకులు చిలకమర్తి వీరభద్రం, మెలిపాక నాగబాబు, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు శెట్టి బత్తుల వీరబాబు, అడ్డాలు త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

**కాకినాడ: అక్టోబర్ 6 ( శ్రీ చక్ర)**

ముస్లిం మైనార్టీల అభివృద్ధి,సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారుకాకినాడ సినిమా రోడ్ లోని అక్సా మసీదు వద్ద రూ. 24 లక్షల ఖర్చుతో ప్రతిపాదించిన మదరసా భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ద్వారంపూడి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అదే ప్రాంగణంలో మరో రూ.20 లక్షలతో రెండో అంతస్తు కూడా నిర్మించాల్సి ఉందన్నారు. ముస్లిం మైనార్టీల సౌకర్యార్థం ఇప్పటికే కాకినాడ నగరంలో రెండు కొత్త మసీదుల నిర్మాణం , మదరసా, షాదీ ఖానాలను అభివృద్ధి చేస్తామన్నారు. పరలోపేట లో రూ.30 లక్షల వ్యయం తో మదరసా నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూఅండగా ఉంటామని, ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ప్రస్తుత మదరసా భవనంతో పాటు వివిధ దశల్లో ఉన్న ఇతర అభివృద్ధి పనులన్నింటిని రెండు - మూడు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కాంట్రాక్టర్లు, అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, జెసిఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్,జిల్లా వక్ఫ్ అధ్యక్షుడు రెహమాన్ ఖాన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భాష, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాలీద్ బిన్ వలి, మసీదు ప్రతినిధులు అక్మల్. తాజుద్దీన్, షాదిక్, జక్రియ పలువురు ముస్లిం ప్రతినిధులు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

https://www.sreechakranews.com

తిరుపతి

శ్రీచక్ర

శనివారం | అక్టోబర్ | 7 | 2023

Saturday 7 october 2023

email: sreechakratelugu@gmail.com



# ఆనం అవినీతి చిట్టా విప్పుతా

ఆనం అవినీతి అనకొండ

**శ్రీ చక్ర**

తిరుపతి జిల్లా వెంకటగిరి జగనన్న లేఔట్ లో ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి చేసిన అవినీతి చిట్టాను త్వరలోనే బహిర్గతం చేస్తానని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ రామ్ కుమార్ రెడ్డి అన్నారు.. నేదురుమల్లి %చీజీ=% భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ...జగనన్న లేఔట్ లో ఎమ్మెల్యే రామనారాయణ రెడ్డి అవినీతి సాక్షాలతో సహా ప్రజలకు వివరిస్తానని తెలిపారు... సాగునీరు తాగునీరు అందించి ఆలుతూరుపాడు రిజర్వాయర్ లో కూడా అవినీతి చేశారన్నారు... దసరా కల్లా వెంకటగిరిలో నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు అందిస్తామని వివరించారు.. ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు అడుగుతున్నారని వీరికి దసరా కల్లా అందిస్తామని తెలిపారు... ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక సంఘం శాఖ మంత్రి ఆదిమూలం సురేష్ హాజరవుతారని తెలిపారు... గ్రామ శక్తి పోలేరమ్మ జాతరలో చిన్న చిన్న లోటుపాట్లు జరిగాయని వీటిని సరిదిద్దుకొని వచ్చే ఏడాది మరింత వైభవంగా అమ్మవారి జాతర నిర్వహిస్తామన్నారు... తొలిసారిగా పోలేరమ్మ తల్లిని విరూప మండపంలోకి తీసుకువెళ్లి వీరూపోత్సవం చేయడం ఇదే తొలిసారి అని తెలిపారు....



# అడుగులు వేస్తూ.. ఆత్మీయత పంచుతూ..! గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మి

రూ.10 కోట్లుతో సాయినగర్ పంచాయతీలో అభివృద్ధి పనులు

**తిరుపతి రూరల్, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

చేసిన అభివృద్ధిని వివరిస్తూ చేయాల్సిన పనుల గురించి తెలుసుకునేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పాద యాత్రగా అడుగులు వేస్తూ గడప గడపకు వెళ్లి అక్కడి వారితో ఆత్మీయతను పంచుకున్నారు. తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీ పరిధిలో శుక్ర వారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను తెలియపరిచారు. అడగకుండానే అన్నీ ఇస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల సానుకూలత వ్యక్తం చేయగా వచ్చే ఎన్నికల్లో తమ బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మి పట్ల జనం ఆత్మీయతను ప్రదర్శిస్తూ హారతులతో స్వాగతం పలికారు. రూ. 10 కోట్లుతో సమగ్రంగా అభివృద్ధి సాయినగర్ పంచాయతీ పరిధిలో గత నాలుగున్నర ఏళ్లలో రూ. 10కోట్లు మేరకు ఖర్చు చేసి ఎన్నో రకాల అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డికి దక్కుతుందని పంచాయతీ సర్పంచ్ డీవీ రమణ ప్రతి గడపలో వివరించారు. అలాగే జగనన్న ప్రభుత్వం నుంచి రూ. 12కోట్ల మేరకు సంక్షేమ పథకాలు కింద నిధులు లబ్ది దారులకు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మంచి మనస్సుతో ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# "జగనన్న స్మార్ట్ టౌన్ షిప్" మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో..

చంద్రగిరి మండలం.. మామండూరు వద్ద 11.92 ఎకరాల్లో వెంచర్ - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి

తుడా కార్యాలయంలో బ్రోచర్ ఆవిష్కరణ, ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీ

**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

తిరుపతి జిల్లా చంద్రగిరి బెంగుళూరు ఆరు లైన్ల జాతీయ రహదారికి సమీపంలో రూపుదిద్దుకోనున్న జగనన్న టౌన్ షిప్ ద్వారా మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారం కానుందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ ఆమోదంతో తుడా ఆధ్వర్యంలో చంద్రగిరి మండలం మామండూరులో 11.92 ఎకరాల్లో జగనన్న టౌన్ షిప్ (ఎమ్ఐజి లే ఔట్) అందుబాటులో ఉందన్నారు. శుక్రవారం తుడా కార్యాలయంలో జగనన్న టౌన్ షిప్ బ్రోచర్ ను తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డితో పాటు వీసీ హరికృష్ణ, సెక్రటరీ లక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న సీఎం జగనన్న సంకల్పంతో ఊర్ల ఊర్లు ఏర్పడ్డాయని తెలిపారు. చంద్రగిరిలో దాదాపు 25 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించిన అంశాన్ని ప్రస్తావించారు. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో జగనన్న టౌన్ షిప్ ఏర్పాటుకు చొరవ తీసుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విశాలమైన రోడ్లు, ఆహ్లాదకర వాతావరణం, ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో మొత్తం 135 ప్లాట్లు ఉన్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం రాయితీతో ప్లాటు కేటాయించనున్నట్లు తెలిపారు. మొత్తం ప్లాట్లలో 10 శాతం ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించనున్నట్లు వివరించారు. అంతే కాకుండా 5 శాతం ప్లాట్లు పెన్షనర్ లకు కేటాయించనున్నారు. ఆసక్తి కలిగిన



దరఖాస్తుదారులు http://migapdtcp.ap.gov.in ను సంప్రదించాలని సూచించారు. ఆన్ లైన్ లో పూర్తి వివరాలు నమోదు చేసుకొని ప్లాటు మొత్తం విలువలో 10 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు తుడా కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చు అని తుడా వీసీ హరికృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడా ప్రణాళిక విభాగం అధికారి శ్రీనివాసులు రెడ్డి, ఇతర విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## జై పోలేరి...

# అశేష జనసందోహం నడుమ పోలేరమ్మ విరూపోత్సవం

ఎటుచూసినా ఇసుకేస్తే రాలనంత జనంతో పట్టణం పోటెత్తింది...

జై పోలేరి అనే కిలారింపులతో మార్మోగింది వెంకటగిరి...

**శ్రీ చక్ర వెంకటగిరి**

అశేష భక్తజన సంద్రం అయింది. తిరుపతి జిల్లా వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతర అంబరాన్ని అంటింది. అమ్మవారి పుట్టినిల్లుగా భావించే కుమ్మరి వీధిలోని కుమ్మరి ఇంట్లో పోలేరమ్మ ప్రతిమను తయారు చేసి ఆచారం ప్రకారం సాంగ్యం సమర్పించారు. బుధవారం అర్ధరాత్రి పోలేరమ్మ తల్లిని అమ్మగారి ఇంటి నుంచి అత్తగారి ఇల్లుగా భావించే జీనిగులు వారి వీధిలోని చాకలి మండపానికి తీసుకొచ్చి కనుగుడ్లు, దిష్టిచుక్క పెట్టారు. జై0పోలేరి అనే కిలారింపులతో భక్త జనుల నృత్యాలు, దివిటీల మధ్య పోలేరమ్మ తల్లిని సంప్రం పై కూర్చోబెట్టి ప్రధాన ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ప్రధాన ఆలయంలో అమ్మవారిని నిలిపిన తరువాత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్ ల ద్వారా లక్షలాది భక్త జనులు సందర్శనార్థం సాయంత్రం 4 గంటల వరకు అనుమతించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో వెంకటగిరి రాజకుటుంబీకులు సాయికృష్ణ యాచెంద్ర, సర్వఘ్న కుమార యచెంద్ర, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీలు మేరీగ మురళీధర్, పర్వతనేని చంద్రశేఖర్ లు ఉన్నారు.ఆడపడుచులు సాంప్రదాయంగా పసుపు, కుంకుమ, ముక్కుపుడక, కమ్మలు అమ్మవారికి సమర్పించారు.సాయంత్రం శోభాయాత్ర మొదలైంది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారిని కొలువుదీర్చి పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. రాజాగారి కోట వద్దకు అమ్మవారు రాగానే రాజకుటుంబీకులు పూజలు చేసి హారతి ఇచ్చారు. రాత్రి 7:30 ప్రాంతంలో అమ్మవారిని కైవల్యా నదీ తీరంలో ఉన్న మల్లయ్య తోట కి తీసుకొచ్చారు. విరూప మండపం వద్ద ముందుగా అమ్మవారి అమ్మవారి అలంకరించిన స్వర్ణభరణాలను దేవాదాయ శాఖ ఒక్కొక్కటిగా తీసి భద్రపరిచారు. అనంతరం అమ్మవారిని విరూప గద్దె పై ఉంచిన తరువాత రెడ్డి పెత్తందారు, ఆలయ నిర్వాహకుల



సమక్షంలో అమ్మవారి విరూపం చేశారు. విరూపం చేసే సమయంలో పోలీసులకు భక్తుల మధ్య తోపులాట జరిగింది. జరిగిన తోపులాటలో భక్తులపై పోలీసులు నాటి ఘులిపించారు. అమ్మవారి మట్టి కోసం భక్తులు, పోలీసులు ఎగబడ్డారు. ఇక్కడితో వెంకటగిరి పోలేరమ్మ జాతర ముగిసింది...

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసిన కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు



**శ్రీకాళహస్తి అక్టోబర్ 6 ( శ్రీచక్ర ) :**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం గురు దక్షిణామూర్తి వద్ద శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి,మరియు దేవస్థాన సిబ్బంది వేద పండితులు, ప్రభాకర్ శర్మ, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరి కోట లోని ఇస్రో ను సందర్శించిన ది స్కూల్ విద్యార్థులు



**శ్రీకాళహస్తి అక్టోబర్ 6 ( శ్రీచక్ర ) :**

శ్రీహరి కోట లోని ఇస్రో అంతరిక్ష పరిశోధనా కేంద్రం వారు నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణనమ్ లోని ది స్కూల్ విద్యార్థులు షార్ సెంటర్ సందర్శించారు. షార్ అధికారులు విద్యార్థులకు మిషన్ కంట్రోల్ లాంచింగ్ ప్యాడ్స్ 1 మరియు 2, మిషన్ కంట్రోల్ సిస్టమ్స్ ను గురించి వివరించారు. లాంచింగ్ వెహికల్ ఏ విధంగా ప్రయోగిస్తారు, వీటిని కంప్యూటర్స్ ద్వారా ఎలా నియంత్రణ చేయబడుతుంది. అనే విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. ఇటీవల ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్, ఆదిత్య లాంటి ఉపగ్రహాల ప్రయోగాలు, వాటి పనతీరును సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ది స్కూల్ హెడ్ మిస్ట్రెస్ పి. విశాల, విజ్ఞానశాస్త్రం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 21వ తేదీనన జరగబోవు జాతీయ లోకాదాలతు



**శ్రీకాళహస్తి అక్టోబర్ 6 ( శ్రీచక్ర ) :**

ఈనెల 21వ తేదీనన జరగబోవు జాతీయ లోకాదాలత్ లను విజయవంతం చేయాలని 12అడిషనల్ డిస్టిక్ జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్ , శ్రీకాళహస్తిసివిల్ జడ్జి బేబీ రాణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, పేర్కొన్నారు. శ్రీకాళహస్తి కోర్టు ఆవరణములో 12అడిషనల్ డిస్టిక్ జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్ , విలేకర్ల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాత్రికేయులు లోక్ అదాలత్ గురించి ప్రచారంచేస్తూరాజీమార్గమే రాజ మార్గమని వారికి తెలియజేయాలి సూచించారు, క్రిమినల్ కేసులతో ముడిపడిన సివిల్ కేసులను కూడా రాజి చేయాలన్నారు. , లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేందుకు తోడ్పడాలని చెప్పారు,తద్వారా విలువైన కోర్టు సమయముంతో పాటు కక్ష దారులు సమయం ధనం ఆదావుతుందని తెలిపారు.

## రోడ్డున పడ్డ మహిళ పాడి రైతు

ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపులు

**వరదయ్యపాలెం అక్టోబర్6( శ్రీ చక్ర)**



వరదయ్యపాలెం మండలంలోని గూడల వారి పాలెం పరిధిలోని పొలాలలో మేతమేస్తున్న రెండు బర్రెలు కరెంట్ షాక్కు గురై మృతి. తన కుటుంబ జీవనాధారంగా ఉన్న రెండు బర్రెలు మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా పాడి రైతు చెంగమ్మ(గురువమ్మ) ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న వైనం..గత కొంతకాలం క్రితం పాము కాటుకు గురై బర్రె మృతి చెందడంతో మిగిలి ఉన్న రెండు బర్రెలతో జీవనం సాగిస్తున్న గురువమ్మ(చేంగమ్మ) .ఆ రెండు బర్రెలు కూడా ఈరోజు మృతి చెందడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండడం అధికారులు ,ప్రజాప్రతినిధులు గమనించాలి.

# తిరుపతి డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా బాధ్యతలు చేపట్టిన ఈశ్వరమ్మ

**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**



తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ లో సహాయ పౌర సంబంధాల అధికారిగా పని చేస్తున్న ఈశ్వరమ్మకు డివిజనల్ పౌర సంబంధాల అధికారి గా పదోన్నతి కల్పిస్తూ తిరుపతి కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థానం నందు కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు పోస్టింగ్ ఇస్తూ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నేడు శుక్రవారం సాయంత్రం తిరుపతి డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా ఈశ్వరమ్మ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం హుండీ లేకింపు, 11- 10 - 23 న

**శ్రీకాళహస్తి అక్టోబర్ 6 ( శ్రీచక్ర ) :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నందు ఈ నెల అనగా 11-10-23 న ఉదయం 7 గం "" ల నుండి ప్రారంభమగును , శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం లో పనిచేయు ఉద్యోగులు పాలుగొనాలని , తెలియపరిచారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటుందన్నారు. హుండీ లెక్కింపు లో పలుగొనేవరు, తెల్ల పంచి మరియు తెల్ల కండువా ను ధరించి ఎటువంటి ఆభరణాలు ధరించకుండా రావాలి అని తెలియపరిచరు.

# టీటీడీ చే రాయలోరి జయంతోత్సవాలను నిర్వహిస్తూ , స్థూపాన్ని ఏర్పాటు చేయాలి



**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

దక్షిణ భారతదేశ నలు దశలను అభివృద్ధి చేసిన విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయల వారి జయంతోత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది ఘనంగా ఓ వారం పాటు నిర్వహించాలని అలాగే రాయలవారు తవ్వించిన రాయలచెరువు వద్ద రాయలవారి స్తూపాన్ని ఏర్పాటు చేయాలని రాయల్ పీపుల్స్ ఫ్రెంట్ వ్యవస్థాపకులు తిరుమలశెట్టి రెడ్డి శేఖర్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ జీవించిన 40 సంవత్సరాల కాలంలో 20 సంవత్సరాలు యుద్దాలకే ఆయన జీవితం అంకితమైనదన్నారు రాయల వారి గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. తిరుమల శ్రీవారిని రాయలవారు ఏడుసార్లు దర్శించుకున్నారని అప్పట్లో మణి మకుట వజ్ర వైడూర్యాలు వెంకన్నకు సమర్పించారని గతాన్ని గుర్తు చేశారు. అలాగే తిరుపతి , శ్రీకాళహస్తి , శ్రీశైలం తదితర ఎన్నో ప్రాంతాలలో గాలిగోపురాలను నిర్మించారని కొనియాడారు. కనుక తిరుపతి , తిరుమలలో రాయల వారి బలిజ భవన్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో తమ ఆర్పిఎఫ్ ఉందని ఆయా ప్రాంతాలలో రాయల వారి కీర్తిని చాటుతూ రాయలవారి స్తూపాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్ పి ఎఫ్ నాయకులు గుట్ట నాగరాజు రాయల్ , హరినాథ్ , పోకల లక్ష్మణరావు , గుండాల వేణుగోపాల్ , ఎం జీవ , మాచర్ల మునికృష్ణ , ముని ప్రసాద్ , గిరి రాయల్ తదితరులు పాల్గొన్నారు

# నేడు తిరుపతి లో జర్నలిస్టుల నిరసన

**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

అక్టోబర్ మూడో తేదీ న్యూఢిల్లీలో 46 మంది జర్నలిస్టులు, కవులు, రచయితలపై నిఘా సంస్థలు దాడి చేసి అక్రమ అరెస్ట్ లు చేశారు. న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రభీర్ పురకాయస్థ తోపాటు ఆరుగురు జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించారు. అరెస్ట్ లకు నిరసనగా జర్నలిస్టులకు సంఘీభావంగా రేపు శనివారం ఉదయం 10 గంటలకు బస్ స్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్ట్ ,దళిత, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరగనుంది.

# మాజీ ఎమ్మెల్సీ అంగర ను అడ్డుకున్న పోలీసులు

**రాజమండ్రి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

రాజమండ్రిలో నారా లోకేష్ ను కలవడానికి బయలుదేరిన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో ఆయన కారును సీఐ, పలువురు ఎస్సైలు నిలువరించి రాజమండ్రి వెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. దీంతో ఆగ్రహించిన రామ్మోహన్ మాట్లాడుతూ రాజమండ్రి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఉన్న తనను రాజమండ్రి వెళ్లడానికి వెళ్లడానికి అనుమతి కావాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రజల హక్కులను కాలరాయడం తగదని అన్నారు. ప్రజా కోర్టులో జగన్ కు ఉరిశిక్ష తప్పదని అంగర హెచ్చరించారు. అనంతరం ఆయనకు 41 నోటీసులు అందించి రామ్మోహన్ ను పోలీసులు ఇంటి దగ్గర దించి వెళ్లారు.

# బీసీలు చైతన్యం కాకుంటే రేపటి భవిష్యత్తు చీకటి యుగమే

**వరదయ్యపాలెం, అక్టోబర్6( శ్రీ చక్ర).**

వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ కులాలు రాజకీయంగా చైతన్యవంతులు కాకుండా పోయినట్లయితే రేపటి భవిష్యత్తు చీకటి యుగం అవుతుందని, వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ సభ్యులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ నాయకులు డా"ఎస్ నాగరాజు తన ప్రకటనలో పేర్కొన్నారు.భారతదేశ ప్రధానమంత్రి బీసీ వర్గానికి చెందిన వ్యక్తి అయి ఉండి బీసీ కులాల గురించి ఆలోచన చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన వాపోయారు. ఇటీవల ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు హర్షించదగ్గ విషయమైనప్పటికీ ఇందులో బీసీ సబ్ కోటా లేకపోవడం అత్యంత దారుణమని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 క్లాస్ డి ప్రకారం 73వ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు రాజకీయ రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. సుమారు 21 రాష్ట్రాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేస్తున్నారు. అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్లో బీసీ సబ్ కోటాను మహిళా రిజర్వేషన్ బిల్లు లో అమలు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఏ శాస్త్రీయ కోణంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు చేశారో అర్థం కావడం లేదని, దేశ జనాభాలో 15% అగ్ర కులస్తులు ఉన్నట్లు 2011 జనాభా లెక్కల ప్రకారం తెలుస్తుంది .అయితే వీరిలో పేదలు లేకపోలేదు. నాలుగు శాతం పేదలున్న అగ్రకులాల వారికి పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. రాజ్యాంగ సవరణ 103 ద్వారా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 శాతం కల్పించడం ఇందులో ఎస్సీ ఎస్టీ బీసీలను



మినహాయించడం జరిగింది. విద్యా ఉద్యోగాల్లో శాస్త్రీయంగా పరిశీలించినట్లయితే ఎస్సీ ఎస్టీ బీసీల కు అన్యాయం జరుగుతున్నట్లు తెలుస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 క్లాస్ 4 ఆర్టికల్ 16 క్లాస్ 4 ప్రకారం రిజర్వేషన్లు సామాజికపరంగా కల్పించాలి తప్ప ఆర్థికపరంగా కల్పించాలని ఎక్కడ లేదు. రిజర్వేషన్లు 50 శాతం పెంచకూడదని సుప్రీంకోర్టు నియమాన్ని పక్కనపెట్టి రిజర్వేషన్లు అమలు చేయడం పై బీసీ కులాలు రాజకీయ చైతన్యవంతులై ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష"కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి అక్టోబర్ 6 ( శ్రీచక్ర ) :**

శ్రీకాళహస్తి మండలం, చెల్లపాలెం సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకముగా చేపడుతున్న "జగనన్న ఆరోగ్య సురక్ష"కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీ పవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. అనంతరం వైద్యులతో కలిసి ప్రజలకు ఎటువంటి సేవలు అందజేస్తున్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబాలకు ఉత్తమమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం ద్వారా. ప్రతీ పేదవాడికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారని,జగనన్న చేపడుతున్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతం కి ఇప్పటికీ ఒకటే తేడా మీరు గమనించాలి గతంలో జన్మభూమి కమిటీ ద్వారా పచ్చ చొక్కా వేసుకున్న వారికి పథకాలు అందేటివి, ఇప్పుడు మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేస్తున్నారు. ఇంతే కాకుండా మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ముస్లిం సోదరీమణులకు మేనమామ సాంగంగా బీరువా మంచం, నిరుపేదలు ఎవరైనా చనిపోతే వారికి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ మొత్తం మా కుటుంబ సభ్యులుగా భావించి మేం పని చేస్తున్నాము. అందరు లాగా ఓట్లు వేయించుకొని మేము హైదరాబాద్లో, బెంగళూరులో వెళ్లి కూర్చోలేదు. మా నాన్న బియ్యపు మధుసూదన్ రెడ్డి గెలిచినప్పటి నుంచి శ్రీకాళహస్తిలోని ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మీకు ఎవరికి ఏలాంటి సహాయం కావాలన తప్పక చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు



వయ్యాల కృష్ణారెడ్డి,ఎంపిపి చంగల్ రాయులు,ఎంపీటీసీలు హరి రెడ్డి,మధుమోహన రెడ్డి,బోర్డ్ మెంబర్ గోపి గౌడ్, మండల మహిళా కన్వీనర్ రాజ్యలక్ష్మి, భాను ప్రకాష్, మురళి బాబు, మునిరాజ్,రామచంద్రయ్య,సునీత,వెంకట్ రెడ్డి,పద్మనాభం,యలప్ప రెడ్డి, చంద్రబాబు, అంకయ్య, సుధాకర్ రెడ్డి,పోలయ్య,ఏ.ఎన్. ఎం లు,డాక్టర్లు, సచివాలయం అధికారులు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి వసతులు లేవు... వీది లైట్స్ లేవు...సమస్యలు తిష్ట వేసిన గ్రామాలు...

పలు పంచాయతీలలో వెలగని విద్యుత్ దీపాలు, చీకట్లో గ్రామస్తులు...

గ్రామాల అభివృద్ధి మరిచిన పంచాయతీలు...

గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలి...

మొబైల్ ఫోన్ వెలుగులతో నిరసన వ్యక్తం చేస్తున్న పులివర్తి సుధా రెడ్డి, గ్రామస్థులు...

**యర్రావారి పాలెం అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

యర్రావారి పాలెం మండలం, పలు పంచాయతీలో "బాబుతో నేను" అనే కార్యక్రమంలో ఇంటి ఇంటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ... భరోసా కనిపిస్తూ ముందుకు సాగుతున్నారు. గత కొద్దిరోజులుగా పలు గ్రామాలలో పర్యటిస్తున్న సుధా రెడ్డి. చింత గుంట, కమ్మల్ల పంచాయతీలో కమలయ్య గారి పల్లి, తూర్పుపల్లి, తాటిమాకులపల్లి, యనమల పల్లి, మంది రెడ్డి గారి పల్లి, తెట్టపల్లి, వెడ్డేవాండ్ల పల్లి, పచ్చారవాండ్ల పల్లి, కార్ల వాండ్ల పల్లి పలు పంచాయతీల పర్యటనలో గ్రామస్తులు పలు సమస్యలను సుధా రెడ్డికి వివరించారు. సమస్యలలో ముఖ్యంగా తాగడానికి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నట్లు... నెలలు గడుస్తున్నా వీధిలైట్లు వెలగడం లేదని పిల్లలు, వృద్ధులు బయట తిరగడానికి కూడా భయపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అధికారులకి సమస్యలు వివరించినప్పటికీ ఇటువంటి స్పందన లేదని సుధా రెడ్డికి వివరంచారు. చంద్రగిరి నియోజకవర్గం కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందింది అని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటూ ఉంటాడు. గ్రామాలలో పర్యటిస్తే తెలుస్తుంది. గ్రామాలలో గ్రామస్తుల పరిస్థితులు



మాత్రం ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గ్రామాలలో సమస్యలను రాజకీయ నాయకులు సైతం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా రని... అధికారులు స్పందించి గ్రామాలలోని చిన్నిపాటి సమస్యలను తీర్చగలరని పులివర్తి సుధా రెడ్డి కోరారు.

# ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతులు చేయడం జగనన్న సురక్ష లక్ష్యం - మేయర్ డాక్టర్ శిరీష

జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోండి - కమిషనర్ శ్రీమతి హరిత

**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతులను చేయడమే జగనన్న సురక్ష లక్ష్యమని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ శ్రీమతి హరిత అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 1,6 వార్డులకు సంబంధించి తిరుమల రెడ్డి నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లో మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ బోకం అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యంతో ఈ జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వాలంటీర్, ఆరోగ్య కార్యకర్తలు వచ్చి పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి టోకెన్ ఇస్తారాన్నారు. వారు ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చి వైద్యం పొందవచ్చునని అన్నారు. ఒకవేళ టోకెన్ లేకున్నా నేరుగా శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీ సమస్యలు, జనరల్ మెడిసిన్, కంటి వైద్యం అందిస్తున్నారని అన్నారు. అలాగే అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. గురువారం నిర్వహించిన శిబిరంలో సుమారు 700 మంది సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు. ఏవైనా ప్రధాన ఆరోగ్య సమస్యలు ఉంటే ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీస్ డాక్టర్ నరేంద్ర రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి ప్రదాత విషనరీ లీడర్...వినీల్

ప్రపంచం గర్వించ దగ్గ ఒక గొప్ప వ్యక్తి...

మాలాంటి యువతకి ఆదర్శవంతుడు...

దూరదృష్టి గల నాయకుడు కోసం రాష్ట్రం ఎదురుచూస్తోంది...

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈరోజు యువతతో...

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పులివర్తి వినీల్...

**చంద్రగిరి అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత కొద్దిరోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు. ఈరోజు యువతతో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ఈరోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వినీల్ మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు విజన్ కలిగి దూరదృష్టి గల గొప్ప నాయకుడు,ఒక పరిజ్ఞానవంతుడు, ఆదర్శ రాజకీయవేత్త, మాలాంటి యువతకి ఆదర్శవంతుడు, గత నాలుగు సంవత్సరాలుగా చదువుకున్న యువత నిరుద్యోగంతో సతమతమవుతున్నారు. 70 వయస్సు దాటినా కూడా ఉత్సాహంగా ఉల్లాసంగా యువతకి స్ఫూర్తిదాయకంగా ఉంటారని వినీల్ అన్నారు. అలాంటి ఒక మహోన్నత వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయడం మా అందరికీ చాలా ఆవేదనను కలిగిస్తోంది. మన



రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆయన్ని మళ్లీ సీఎంగా గెలిపించి మేమందరం శక్తివంచన లేకుండా కృషి చేస్తాం అన్నారు. నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, యువతకు పులివర్తి వినీల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయండి. కమిషనర్ హరిత

**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నగరంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, ఏఈకామ్, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో శుక్రవారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కావున అందరూ అధికారులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందన్నారు. నగరంలో ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలిసే విధంగా సెంటర్ పనిచేస్తుందన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించనున్నారు.



ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఏ ఈ కామ్ ప్రతినిధి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్ – చీకటిని తరిమికొట్టే క్రాంతి మొదలైందని వారికి తెలీదు : తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి

**తిరుచానూరు, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగులేదని కొందరు అనుకుంటున్నారని.. కానీ రాష్ట్రంలో చీకటిని తరిమికొట్టే క్రాంతి మొదలైందని వారికి తెలీదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తదనంతర పరిణామాల నేపథ్యంలో 'కాంతితో క్రాంతి' నిరసన కార్యక్రమానికి ఆ పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై బ్రాహ్మణి ట్వీట్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు %డ% చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "మన రాష్ట్రాన్ని, మన భవిష్యత్తును చీకటి చేసి.. దాన్ని కనిపెట్టకుండా మనల్ని కళ్లు మూసుకో అంటున్నారు కొందరు. చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగులేదు అనుకుంటున్నారు. కానీ రాష్ట్రంలో చీకటిని తరిమికొట్టే క్రాంతి మొదలైందని వాళ్లకు తెలీదు. మనమెందుకు చీకట్లో ఉండాలి?అక్టోబర్ 7న రాత్రి 7 గంటలకు ఇళ్లలో లైట్లు ఆఫ్ చేసి బయటకు వచ్చి 5 నిమిషాల పాటు దీపాలు, సెల్‌ఫోన్ టార్చ్, కొవ్వొత్తులు వెలిగిద్దాం. రోడ్డుపై ఉంటే వాహనాల లైట్లు బ్లింక్ చేద్దాం" అని తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు టిడిపి ప్రధాన కార్యదర్శి దామా సాయి రాయల్, తిరుపతి జిల్లా టిడిపి తెలుగు యువత హరిరామ్ రెడ్డి, పాల్గొన్నారు.



# గడప గడపలో సంక్షేమ వెలుగులు..! పల్లెల్లో హర్షిత్ రెడ్డికి జేజేలు పలికిన యువత

శివార్లలో ఎదురేగి స్వాగతం పలికిన గ్రామస్తులు – కర్పూర హారతులతో సాదర స్వాగతం

**రామచంద్రపురం, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

జగనన్న ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాలు గడప గడపలో వెలుగులు నింపాయి.. పల్లె ప్రజలు అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు.రామచంద్రాపురం మండలం కొత్త కండ్రిగ పంచాయతీ పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ జాబితాలను లబ్దిదారులకు అందజేసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి కర్పూర హారతులు పట్టిన మహిళలు సాదరంగా ఆహ్వానించి ఆత్మీయతను పంచుతూ తమ కష్ట సుఖాలను పంచుకున్నారు. పల్లెల్లో యువత మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి. హర్షిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జేజేలు పలుకుతూ బాణాసంచా పేల్చి డప్పుల మోత మోగిస్తూ పండుగ వాతావరణం తీసుకు వచ్చారు.రూ. 2.50కోట్లుతో అభివృద్ధి పనులు కొత్త కండ్రిగ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు సుమారు రూ. 2.50కోట్లు వెచ్చించినట్లు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అక్కడి గ్రామస్తులకు వెల్లడించారు. ప్రతి పల్లెలో అవసరమైన చోటల్లా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.అడగకుండానే అన్నీ ఇస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి



భాస్కర్ రెడ్డి పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# గ్రామీణ మౌళిక సదుపాయల కల్పనకు నిధులు

**కాకినాడ, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పనకు సి.ఎం. జగన్మోహన్రెడ్డి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎం.పి.డి.ఒ. స్వప్న అధ్యక్షత వహించగా కాకినాడరూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ముఖ్య అతిధిగా పాల్గొని అభివృద్ధి పనులకు కొబ్బరి కాయలు కొట్టి శంఖుస్థా పన చేసారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ వాకలపూడి జెడ్.పి. హైస్కూల్ వద్ద 37లక్షల రూపాయల నిధులతో బొంబాయి చెరువు అభివృద్ధి –పార్కు నిర్మాణం, 30లక్షల రూపాయల నిధులతో సి.సి. రోడ్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేసామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. నురుకుర్తి రామకృష్ణ, ఎం.పి.పి. గోపిశెట్టి పద్మజాబాజ్జీ, వైసిపి నాయకుడు విజయసారధి, కర్రి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి భూముల పరిష్కారం లో భాగంగా కలెక్టర్ వెంకటరమణ తో సమావేశమైన డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి.



**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

తిరుపతి అర్బన్ లో శెట్టిపల్లి భూ యజమానులకు వెంటనే ప్రొసీడింగ్స్ ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టవలసిందిగా కోరడం జరిగింది. అందులకు కలెక్టర్ స్పందిస్తూ ఈనెల 25వ తారీకున ప్రొసీడింగ్స్ అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి బతేన బాబు, బాల మురళికృష్ణ, రామకృష్ణ, కందారపు మురళి, ఎమ్మార్ వెంకటరమణ, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి, రుయా వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్ర శేఖర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో అక్కాతమ్ముడి దారుణహత్య



**తిరుపతి, అక్టోబర్ 6 (శ్రీచక్ర)**

తిరుపతి (క్రైమ్): తిరుపతిలో దారుణం చోటుచేసుకుంది. కపిలతీర్థం సమీపంలోని ఓ హోటల్‌లో అక్కాతమ్ముడు హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన యువరాజ్ కుటుంబసమేతంగా శ్రీవారి దర్శనం కోసం తిరుపతి చేరుకున్నాడు.. ఓ ప్రైవేట్ హోటల్‌లో అద్దెకు దిగారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తన భార్య మనీషా, బావమరిది హర్షవర్ధన్‌ను యువరాజ్ కత్తితో పొడిచి దారుణంగా హతమార్చాడు. అనంతరం ఇద్దరు పిల్లలను తీసుకుని వెళ్లి అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది..

## శ్రీశ్రీ పోలేరమ్మ ఆశీస్సులతో ప్రతి ఏడాది ఎల్ కె ఆర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శ్రీ చక్ర వెంకటగిరి**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని పాత బస్టాండ్ లో వైసిపి నియోజకవర్గ సీనియర్ నేత న్యాయవాది లక్కమనేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఏడాది నుంచి అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి జాతరకు నిర్వహిస్తామని తెలియజేశారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి పోలేరమ్మ తల్లి జాతరను రాష్ట్ర పండుగ చేసేందుకు ఎంతో కృషి చేశారని, ఈజాతరను రాష్ట్ర పండగ చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు వెంకటగిరి సమన్వయకర్తకు ప్రత్యేకాభినందనలని తెలియజేశారు. ఈ ఏడాది జరిగిన జాతర భక్తుల జాతరగా సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని, ప్రతి భక్తుడికి అమ్మవారి దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కుటుంబ సభ్యులు డాక్టర్ లక్కమనేని సాయి తేజ, భాను, ఉమా శంకర్ మరియు , సుంకర రాజేష్, రవి, రాజేష్, చంద్ర, మనోజ్, పాల్గొన్నారు...

# ఆశ్చర్యపరుస్తున్న భగవంత్ కేసరి స్ట్రాటజీ




మాములుగా బాలకృష్ణ సినిమాలంటే మాస్ ఆడియన్స్ ని లక్ష్యంగా పెట్టుకునేలా దర్శక నిర్మాతలు ప్రమోషన్ చేసుకుంటారు. గత రెండు బ్లాక్ బస్టర్స్ అఖండ, వీరసింహారెడ్డి ఆ రకంగా గొప్ప విజయం సాధించినవే. అయితే భగవంత్ కేసరి విషయంలో మాత్రం దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త స్ట్రాటజీతో అభిమానులని ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇప్పటిదాకా రెండు లిరికల్ వీడియో సాంగ్స్ వచ్చాయి. ఏదీ డ్యూయెట్ కాదు. పోనీ స్పెషల్ నెంబరూ కాదు. శ్రీలీల, బాలయ్యల అనుబంధాన్ని హైలైట్ చేసేలా వేర్వేరు సందర్భాలకు సంబంధించినవి. ఒకటి వినాయకుడిది, మరొకటి తండ్రి సెంటిమెంట్ ది. భగవంత్ కేసరిలో బోలెడు కమర్షియల్ అంశాలు, ఫ్యాన్స్ కి కిక్కిచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నప్పటికీ ఒక ప్లానింగ్ ప్రకారమే ఆడియెన్స్ మైండ్ లో ఈ చిత్రాన్ని రిజిస్టర్ చేస్తున్నారు. ప్రాణంగా చూసుకుంటూ పెంచి పెద్ద చేసిన పాప కోసం ఎంత దూరమైనా వెళ్లే ఒక పవర్ ఫుల్ పాత్రలో బాలయ్య కనిపించనున్నారనే వార్త గతంలోనే వచ్చింది. దానికి బలం చేకూర్చేలా శ్రీలీలతో ఆయనకున్న బాండింగ్ ని పాటల రూపంలో ఎస్టాబ్లిష్ చేస్తున్నారు. హీరోయిన్ కాజల్ అగర్వాల్ కన్నా ఎక్కువగా శ్రీలీల మీద ఫోకస్ ఉండటం గమనించాల్సిన అంశం. ఇదంతా పబ్లిసిటీ స్ట్రాటజీలో భాగమే. ఈ వారంలో రిలీజ్ చేయబోతున్న ట్రైలర్ లో అసలు మాస్ ని చూపించబోతున్నారు. ఏపీ రాజకీయ వాతావరణంలో అనిశ్చితి ఉన్నప్పటికీ అక్టోబర్ 19 విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని నిర్మాతలు క్రమం తప్పకుండా అప్డేట్స్ ఇస్తూనే ఉన్నారు. అదే రోజు విజయ్ లియోతో తీవ్రమైన పోటీ ఉన్నా అనిల్ రావిపూడి పటాస్ మార్కు టేకింగ్ మీద అభిమానులు పూర్తి నమ్మకంతో ఉన్నారు. మరుసటి రోజు టైగర్ నాగేశ్వరరావు ఉండటంతో ఓపెనింగ్స్ పరంగా కొంత ప్రభావం పడే ఛాన్స్ ఉన్నప్పటికీ బాలయ్య మాస్ సినిమా ట్యాగ్ లైన్ కు తగ్గట్టు డోంట్ కేర్ అంటుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు.

# నెగిటివ్ రియాక్షన్లు కనిపిస్తున్నాయేంటి




విపరీతమైన హైప్ మధ్య బయటికి వచ్చిన లియో ట్రైలర్ మీద సోషల్ మీడియాలో నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువ వినిపిస్తోంది. ఆశించిన స్థాయిలో లేదని, విక్రమ్ జైలర్ లను కేవలం బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో నిలబెట్టిన అనిరుద్ రవిచందర్ రేంజ్ లో బీజీఎమ్ వినిపించలేదని రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా గూస్ బంప్స్ ఇచ్చే షాట్స్ చూపించకుండా కథకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన క్లూస్ ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ సమస్య వచ్చి పడింది. వ్యూస్, లైక్స్, కామెంట్స్ వెల్లువలా వచ్చి పడుతున్నాయి కానీ అసలు మ్యాటర్ మీద పెద్ద డిస్కషన్ జరుగుతోంది.లియో 2005లో వచ్చిన హాలీవుడ్ మూవీ ఏ హిస్టరీ అఫ్ వయొలెన్స్ నుంచి స్ఫూర్తి పొందిందని ముందు నుంచి లీకులు తిరుగుతూనే ఉన్నాయి. దానికి తగ్గట్టే ట్రైలర్ లో చాలా సీన్లు ఆ స్టోరీ లైన్ కి దగ్గరగా కలుస్తున్నాయి. కాకపోతే మన స్టైల్ లో గ్యాంగ్ స్టర్ ట్రీట్మెంట్ ఇచ్చి సంజయ్ దత్, అర్జున్ సర్జ పాత్రలతో కొంచెం డిఫరెంట్ టచ్ ఇచ్చే ప్రయత్నం చేశాడు లోకేష్. పూర్తి సినిమా చూడకుండా నిర్ధారణలకు రాలేం కానీ ట్విట్టర్, ఫేస్ బుక్ వేదికగా కనిపిస్తున్న ఫీడ్ బ్యాక్ మాత్రం ఒకింత ప్రతికూలంగానే ఉంది. లో ప్రొఫైల్ కోసం లోకేష్ ఇలా చేశాడా అనేది వేచి చూడాలి. ఇదంతా ఎలా ఉన్నా లియో హైప్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. విడుదల నాటికి ఒక్కసారిగా అంచనాలు ఆకాశం తాకుతాయి. పైగా అక్టోబర్ 19కి ముందు రోజు సాయంత్రమే పెయిడ్ ప్రీమియర్లు వేసేందుకు నిర్మాతలు సిద్ధపడుతున్నారంటే కంటెంట్ మీద ఏ స్థాయిలో నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంచెం కన్ఫ్యూజ్ అయ్యేలా లోకేష్ కనగరాజ్ ట్రైలర్ ని కట్ చేయించడం ఒక ఎత్తుగడలా కనిపిస్తోంది. సైకో కిల్లర్, ఇద్దరు గ్యాంగ్ స్టర్లు, భయపడే తత్వమున్న హీరో, అతనిలాగే ఉండే మరొకడి దారుణమైన గతం ఇవి కాకుండా లియోలో బయటికి చెప్పని సర్ప్రైజ్ లు చాలా ఉన్నాయట. చూద్దాం.

# ప్రభాస్ ఇలా కనిపిస్తే అరాచకమే



బాహుబలి తర్వాత ప్రభాస్ అన్నీ ప్యాన్ ఇండియా సినిమాలే చేస్తున్నాడు కానీ మిర్చి, ఈశ్వర్ రేంజ్ లో ఒక ఊర మాస్ కంటెంట్ పడాలని అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. బడ్జెట్ తక్కువైనా పర్లేదు కానీ నిఖార్సైన తెలుగు కమర్షియల్ బొమ్మలో చూడాలని వాళ్ళ కోరిక. మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న మూవీ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో అలాగే కనిపిస్తాడనే టాక్ ఉంది కానీ గెటప్ ఎలా ఉంటుందో అంతు చిక్కడం లేదు. ఈలోగా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఉపయోగించి లీకుల ఆధారంగా కొందరు ఫ్యాన్స్ డార్లింగ్ ఎలా ఉంటాడనే దాని మీద ఒక ఆర్ట్ డిజైన్ చేశారు. నిజంగానే అదిరిపోయిందనిపించేలా ప్రభాస్ కటవుట్ అరాచకంగా ఉంది. ఊహించి చేసిందే కానీ ఒకవేళ అచ్చం ఇదే మేకోవర్ తో కనక ఓ ఫ్యాక్షన్ సినిమా తీస్తే రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమే. ఇదొక్కటే కాదు మహేష్ బాబు రాజమౌళి ఫారెస్ట్ మూవీకి సంబంధించి కూడా కొన్ని ఇమేజెస్ తయారు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సలార్ లో ప్రభాస్ ఫ్యాన్స్ కోరుకున్నట్టే ఉన్నా అధిక శాతం అది కెజిఎఫ్ లాగా బ్లాక్ బ్యాక్ గ్రౌండ్ తో ఉంటుంది. సో నేటివిటీ పరంగా మన మాస్ కు కొంచెం దూరంగానే ఉంటుంది. కానీ మారుతీది మాత్రం అలా ఉండదని ఇన్ సైడ్ టాక్. డిసెంబర్ లో సలార్ 1 రిలీజయ్యాక రెండో భాగం షూటింగ్ మొదలవుతుంది. ఆలోగా కల్కి ఫస్ట్ పార్ట్ ని ఒక కొలిక్కి తీసుకొస్తారు. జనవరి నుంచి మారుతీ షూటింగ్ మళ్ళీ వేగమందుకుంటుంది. సందీప్ వంగా స్పిరిట్ ని వేసవి లోగానే మొదలుపెట్టొచ్చు. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్లాన్ చేసుకున్న మరో ప్యాన్ ఇండియాకు సంబంధించిన స్క్రిప్ట్ ఫైనలైతే అది కూడా సెట్స్ పైకి వెళ్తుంది. రాబోయే మూడేళ్ళకు సరిపడా రిలీజులు ప్రభాస్ రెడీ చేసి పెడుతున్నాడు. కాకపోతే తన చేతుల్లో లేని వాయిదాల పర్వం వల్ల ఫ్యాన్స్ ఫీలవుతున్నారు తప్పించి వేగంగా భారీ చిత్రాలు చేయడంలో ప్రభాసే ముందున్న మాట వాస్తవం.

# ఆ సినిమాపై ఆశలు వదులుకోని సుధీర్

లెజెండరీ బ్యాడ్మింటన్ ప్లేయర్ కమ్ కోచ్ పుల్లెల గోపీచంద్ బయోపిక్ గురించి చర్చ ఇప్పటిది కాదు. ఐదేళ్ల ముందే ఈ సినిమా కోసం సన్నాహాలు మొదలయ్యాయి. ఓ ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ దాదాపు వంద కోట్ల బడ్జెట్లో సినిమా చేయడానికి ప్రణాళికలు రచించుకుంది. గోపీ స్నేహితుడు, ఒకప్పటి బ్యాడ్మింటన్ ప్లేయర్ కూడా అయిన సుధీర్ బాబు హీరోగా.. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో ఈ సినిమా చేయాలనుకున్నారు. కొంత కాలం ప్రి ప్రొడక్షన్ పనులు జోరుగా జరిగాయి. సుధీర్ సైతం ఈ సినిమా కోసం ప్రిపరేషన్లో ఉన్నాడు. కానీ మధ్యలో ఏమైందో ఏమో.. ఈ ప్రాజెక్ట్ హోల్డ్‌లో పడింది. ప్రవీణ్, సుధీర్ వేర్వేరు ప్రాజెక్టుల్లో బిజీ అయిపోయారు. రెండేళ్లుగా అసలు ఈ సినిమా గురించి చర్చే లేదు. ఇక ఈ సినిమా పట్టాలెక్కే అవకాశాలు లేవని అంతా ఒక నిర్ణయానికి వచ్చేశారు. కానీ సుధీర్ బాబు మాత్రం గోపీచంద్ బయోపిక్ మీద ఆశలు వదులుకోలేదు. ఆ సినిమా కచ్చితంగా ఉంటుందని అంటున్నాడు. గోపీ బయోపిక్ హక్కులు ఒక నిర్మాణ సంస్థ నుంచి మరో ప్రొడక్షన్ హౌస్ చేతికి మారాయని.. తన ఫ్యూచర్ ప్రాజెక్టుల్లో అది కూడా ఒకటిగా ఉంటుందని సుధీర్ చెప్పాడు. ఆటగాడిగా గోపీచంద్, కోచ్‌గా గోపీచంద్.. ఇలా రెండు భాగాలుగా ఈ సినిమా చేయాలని గతంలో అనుకున్నామని.. భవిష్యత్తులో ఎలా చేస్తామో చూడాలని అతనన్నాడు. గోపీ బయోపిక్ కంటే ముందు తాను మరో మూడు చిత్రాలు చేస్తానని.. ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పట్టాలెక్కుతుందని అతను స్పష్టం చేశాడు. దర్శకుడెవరు.. ఇతర వివరాలేంటన్నది అతను ఇప్పుడు మాట్లాడలేదు. ప్రస్తుతం తాను ‘మా నాన్న సూపర్ హీరో’, ‘హరోం హర’ చిత్రాల్లో నటిస్తున్నట్లు సుధీర్ వెల్లడించాడు. సూపర్ స్టార్ కృష్ణ బయోపిక్‌లో నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తానని.. ఆయన జీవితాన్ని సరిగ్గా చూపించే దర్శకుడు కుదరడం కీలకమని అతనన్నాడు.



# రామ్ చరణ్ 17 అంత ఈజీ కాదు



నిన్న రామ్ చరణ్ ముంబైకి వెళ్లి అయ్యప్ప దీక్షను విరమించడంతో పాటు సిద్ధి వినాయకుడి ఆలయానికి వెళ్లిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా తిరిగాయి. ఎంఎస్ ధోనితో దిగిన ఫోటోలు సరేసరి. ఒక యాడ్ షూట్ కోసం వెళ్లిన చరణ్ తో డుంకీ దర్శకుడు రాజ్ కుమార్ హిరానీ చర్చలు జరిపినట్టుగా వచ్చిన వార్త హాట్ టాపిక్ గా మారింది. ఈ కాంబోలో ఒక సినిమా వస్తుందని, దాని కోసమే కథ వినేందుకు కలుసుకున్నారని రకరకాలుగా ప్రచారం జరిగింది. కలుసుకుంది నిజమే కావొచ్చు కానీ ఏకంగా ఒక ప్రాజెక్టు రూపొందుతుందని చెప్పడం అంత నమ్మశక్యంగా లేదు. దీనికి కారణం ఉంది. సాధారణంగా రాజ్ కుమార్ హిరానీ వేగంగా సినిమాలు తీయరు. ఇరవై సంవత్సరాల గ్యాప్ లో ఆయన చేసింది కేవలం అయిదు సినిమాలే. ఆరోది డుంకీ. ఎంతలేదన్నా ఒక్కోదానికి గ్యాప్ మూడేళ్ళ నుంచి అయిదు సంవత్సరాల వరకు ఉంది. స్క్రిప్ట్ కోసమే కాలాన్ని లెక్క చేయకుండా ఖర్చు పెడుతూనే ఉంటారు. డుంకీ తర్వాత ఏది చేయాలో హిరానీ వద్ద అసలు కథే లేదట. అలాంటప్పుడు రామ్ చరణ్ తో చేతులు కలపడం ఇప్పట్లో జరగని పని. ఆయన వయసు అరవై దాటేసింది. ఇకపై వేసే అడుగులు ఎంచుకునే స్టోరీలు చాలా జాగ్రత్తగా చూసుకుంటున్నారు. సో టైం పడుతుంది. వినడానికి బాగానే ఉన్న చరణ్ రాజ్ కుమార్ హిరానీ కాంబో ఇప్పట్లో జరిగేది అయితే కాదు. గేమ్ చేంజర్ పూర్తి చేసి దర్శకుడు బుచ్చిబాబు దర్శకత్వంలో జాయినయ్యేందుకు ఎదురు చూస్తున్న చరణ్ ఆ తర్వాత కమిట్ మెంట్ ఎవరితో అనేది ఇంకా సస్పెన్స్ గానే ఉంది. లిస్టులో ప్రశాంత్ నీల్ ఉన్నాడు కానీ జూనియర్ ఎన్టీఆర్ పూర్తి చేసి, ఆ తర్వాత సలార్ 2 ఫినిష్ చేసి ఇదంతా జరిగే లోపు 2026 వచ్చేస్తుంది. సో చరణ్ 17 ఏ దర్శకుడు హ్యాండిల్ చేస్తాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గానే ఉంది. ఇంకో ఏడాది దాటితే తప్ప క్లారిటీ వచ్చేలా లేదు. అందాక ఎదురు చూడాల్సిందే.

# ‘సైందవ్’ విడుదల తేదీ ప్రకటన..!

టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరు అయినటువంటి విక్టరీ ప్రస్తుతం సైంధవ్ అనే యాక్షన్ ఎంటర్టైనర్ మూవీ లో హీరో గా నటిస్తున్నాడు. ఈ మూవీ.లో శ్రద్ధ శ్రీ నాథ్ , వెంకటేష్ సరసన హీరోయిన్ గా నటిస్తూ ఉండగా ... శైలేష్ కొలను ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇకపోతే ఈ మూవీ ని చాలా రోజుల క్రితం డిసెంబర్ 22 వ తేదీన విడుదల చేయనున్నట్లు ఈ మూవీ బృందం ప్రకటించింది. అలాగే అందుకు అనుగుణంగా ఈ సినిమా షూటింగ్ ను కూడా ఈ మూవీ బృందం పూర్తి చేస్తూ వచ్చింది. ఇకపోతే కొన్ని రోజుల నుండి వెంకటేష్ హీరోగా రూపొందుతున్న సైందవ్ మూవీ ని డిసెంబర్ 22 వ తేదీన కాకుండా వచ్చే సంవత్సరం జనవరి లో సంక్రాంతి కానుకగా విడుదల చేసే ఆలోచనలో ఈ మూవీ బృందం ఉన్నట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. ఇకపోతే కొన్ని రోజుల క్రితం నుండి ఈ సినిమాని వచ్చే సంవత్సరం జనవరి 13 వ తేదీన సంక్రాంతి కానుకగా విడుదల చేసే ఆలోచనలో మూవీ బృందం ఉన్నట్లు అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా ఒకటి రెండు రోజుల్లో రాబోతున్నట్లు ఓ వార్త వైరల్ అయిన విషయం మనకు తెలిసిందే. ఇకపోతే తాజాగా ఈ మూవీ మేకర్స్ ఏ సినిమా కొత్త విడుదల తేదీని తాజాగా ప్రకటించారు. ఈ మూవీ ని డిసెంబర్ 22 వ తేదీన కాకుండా వచ్చే సంవత్సరం జనవరి 13 వ తేదీన విడుదల చేయనున్నట్లు ఈ మూవీ బృందం తాజాగా అధికారికంగా ప్రకటించింది. ఇకపోతే ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదల చేసిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడంతో ఈ మూవీ.పై మంచి అంచనాలు జనాల్లో నెలకొని ఉన్నాయి. మరి ఈ మూవీ తో వెంకటేష్ ఏ స్థాయి విజయాన్ని బాక్స్ ఆఫీస్ దగ్గర అందుకుంటాడో తెలియాలి అంటే మరి కొంత కాలం వేచి చూడాల్సిందే.




Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**